


విజయభాను

హైదరాబాద్, గురువారం 31-08-2017 | VIJAYABHANU DAILY HYDERABAD EDITION | సంపుటి : 36 సంచిక : 349 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఆధార్‌పై కేంద్ర నిర్ణయం...

## పథకాల లబ్ధిదారులకు ఊరట...



న్యూఢిల్లీ : ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు శుభవార్త. ఆధార్ నమోదు గడువును డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 30కి పైగా ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలంటే ఆధార్ వివరాలను సమర్పించడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న అటార్నీ జనరల్ కే కే వేణుగోపాల్ ఆధార్ నమోదు గడువు ప్రస్తుతం సెప్టెంబరు 30 అని, ఈ గడువును డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నామని తెలిపారు.

ఆధార్ స్కీమ్‌ను, ఆధార్ చట్టం, 2016ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ రాయ్, జస్టిస్ ఏ ఎం ఖన్విల్కర్ ధర్మాసనం ఈ పిటిషన్లపై వాదనలను వింటోంది. పిటిషనర్ల తరపు న్యాయవాది శ్యామ్ దివాన్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పథకాల ప్రయోజనం పొందాలంటే తరువాయి 2లో

# నీటి వినియోగ ప్రణాళిక

## ఉన్నతస్థాయి సమీక్షలో ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్: రాష్ట్రం యూనిట్‌గా నీటి వినియోగం ఉండాలని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధికారులకు స్పష్టంచేశారు. ఈ మేరకు కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ రెండు నదుల నీటితో సాగు, తాగునీటి అవసరాలతోపాటు పరిశ్రమలకు, విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన నీటి అవసరాలను తీర్చుకోవాలన్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఆపరేషనల్ మాన్యువల్స్ (నీటి వినియోగ ప్రణాళికలు) రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టు ద్వారా ఏ ప్రాంతం నుంచి ఎన్ని నీళ్లు మిషన్ భగీరథకు ఉపయోగిస్తారో మదింపు చేయాలన్నారు. తెలంగాణ సమస్త ప్రజల అవసరాలను తీర్చడంకోసం డ్రింకింగ్ వాటర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను, సాగునీటి ప్రాజెక్టులనుంచి ఏ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి ఎన్ని నీళ్లు కావాలో లెక్కలు వేసి, వాటి వినియోగానికి పవర్ ఫ్రంట్ ఆఫ్ తెలంగాణను ఏర్పాటుచేయాలని కోరారు. ఇప్పుడున్న నీటి లభ్యతనుబట్టి వచ్చే జూలై వరకు ఆచరించే విధంగా నీటి ప్రణాళిక ఉండాలని, కాళేశ్వరం అందుబాటులోకి వచ్చిన తరువాత శాశ్వత నీటి ప్రణాళిక ఉండేలా రూపొందించాలని అధికారులను కోరారు. భూముల రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. మండలానికో రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. రిజిస్ట్రార్లు లేని మండలాల్లో తహసీల్దార్లకే రిజిస్ట్రార్లుగా అదనపు బాధ్యతలు అప్పగించాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ జరిగినరోజే మ్యుటేషన్ కూడా పూర్తిచేయాలని ఆదేశించారు.

రెవెన్యూ కార్యాలయాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) అధికారుల నియామకానికి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూమి రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి ప్రగతి తరువాయి 2లో

# నేత్రదానంపై అవగాహన నడక 3న

హైదరాబాద్: సెప్టెంబరు 3న నెక్లెస్ రోడ్డులో సైట్-ఎ-థాన్ పేరుతో నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ 2కె బ్లైండ్‌ఫోల్డ్ నడక నిర్వహించనున్నట్లు సక్షం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. బంజారాహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ అధ్యక్షులు, ఆర్థోసర్జన్ డాక్టర్ వేద ప్రకాశ్, కార్యదర్శి ఎన్.కరుణాకర్, రాష్ట్ర మహిళా ఇన్‌ఛార్జి బండకవి శ్యామ గోడపత్రికను విడుదల చేశారు.

వేదప్రకాశ్ మాట్లాడుతూ నేత్రదానంపై అవగాహన కల్పించేందుకు తొలిసారిగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అయిదుగురి కళ్లకు గంతలు కట్టి, వారిని ఒక అంధుడు ముందుకు తీసుకెళ్లేలా నడక ఉంటుందని తెలిపారు.

రాష్ట్రాన్ని అంధరహితంగా మార్చేందుకు అవసరమైన అవగాహనను కల్పించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పరిటాల రవి ఆశయాలు నెరవేరుస్తాం



అనంతపురం: పరిటాల రవి మరణించి ఎంత కాలమైనా ప్రజల గుండెల్లో ఆయన చేసిన పోరాటాలు నిలిచే ఉంటాయని మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పరిటాల సునీత అన్నారు. అనంతపురం జిల్లా రామగిరి మండలం వెంకటాపురంలో రవి జయంతిని నిర్వహించారు. రవి ఘాట్ వద్ద కుటుంబసభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంత్రి దేవినేనితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు తరువాయి 2లో

# జనజీవనం అతలాకుతలం

- నదులను తలపించేలా వీధులు
- రాత్రంతా ఆఫీసుల్లోనే..
- వరద బాధితుల కోసం కమ్యూనిటీ కిచెన్లు
- ఛార్జీలను తగ్గించిన క్యాబ్‌లు, ఊబర్‌లు



దిల్లీ: దేశ ఆర్థిక రాజధాని ముంబయిని భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. మంగళవారం కురిసిన వర్షానికి ముంబయి నగరం సముద్రంలా మారిపోయింది. సాధారణం కన్నా తొమ్మిది రెట్లు ఎక్కువగా వర్షం కురవడంతో వీధులన్నీ నదులను తలపించాయి. అడుగు బయటపెట్టే పరిస్థితి లేకపోవడంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం ఆఫీసులకు వెళ్లిన ఉద్యోగులు తిరిగి ఇంటికి వెళ్లలేకపోయారు. దీంతో రాత్రంతా వారు ఆఫీసుల్లోనే గడపాల్సి వచ్చింది.

మంగళవారం ఉదయం పరిస్థితి మామూలుగానే ఉంది. దీంతో స్కూళ్లు, ఆఫీసులు యథావిధిగా తెరుచుకున్నాయి. తరువాయి 2లో

# సౌకర్యవంతంగా బేగంబజార్‌లో చేపల మార్కెట్ నిర్మాణం

## మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



హైదరాబాద్: బేగంబజార్‌లో ఉన్న చేపల మార్కెట్‌ను రూ.5.25 కోట్ల వ్యయంతో అత్యంత అధునాతనంగా నిర్మించనున్నట్లు రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. ఈ నిర్మాణానికి సంబంధించిన నమూనా పటాలను జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు విభాగం అధికారులు సచివాలయంలో మంత్రికి చూపించారు. నాలుగు అంతస్తుల్లో... 3,539 చ.మీ.ల వైశాల్యంలో భవనాన్ని అన్ని వసతులతో నిర్మిస్తారు. సెల్లార్‌లో పార్కింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో హోల్‌సేల్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్, మొదటి అంతస్తులో రిటైల్ మార్కెట్, కటింగ్ విభాగం, 2వ అంతస్తులో డ్రై ఫిష్, క్యాంటిన్ సౌకర్యాలు ఉంటాయి. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్తది నిర్మించాలని పలువురు ప్రజాప్రతినిధుల నుంచి అందుతున్న వినతులను దృష్టిలో పెట్టుకుని తాను గతంలో ఈ మార్కెట్‌ను సందర్శించానని మంత్రి పేర్కొన్నారు. స్థానిక వ్యాపారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని జీహెచ్‌ఎంసీ అధికారులు మార్కెట్ నమూనాను రూపొందించారని ఆయన వివరించారు. నిర్మాణ ఖర్చులో నేషనల్ ఫిష్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎఫ్‌డీబీ) రూ.2.25 కోట్లు, జీహెచ్‌ఎంసీ రూ. 3 కోట్లు భరిస్తాయన్నారు.

# లోక్‌పాల్‌పై జాప్యం తగదు



## మోదీకి 'అన్నా' ఘాటు హెచ్చరిక

న్యూఢిల్లీ : అవినీతికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడుతున్న అన్నా హజారే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని హెచ్చరించారు. లోక్‌పాల్ నియామకంలో జరుగుతున్న జాప్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం మోదీకి రాసిన లేఖలో లోక్ పాల్ కోసం మరోసారి తీవ్ర తరువాయి 2లో




## టేకిట్ ఈజీ



ఇంటినుంచి బయటకు జాగ్రత్తగా వెళ్లండి.. రోడ్లపై నదుల్లా వరదనీరు.. చూసుకోండి!!

# జిల్లా, మండల పరిషత్‌ల నిధుల మంజూరుకు కృషి

- ఉమ్మడి జిల్లాల్లో అంచెలంచెలుగా వైద్య కళాశాలలు
- జడ్పీ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల



కరీంనగర్ : జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరంగా వచ్చే నిధులను తీసుకవచ్చేందుకు తాను సంఘీభావం తెలుపుతూ, నిధుల మంజూరుకు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రకటించారు. కరీంనగర్‌లో జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు బాధతో ఉన్నారని, దీన్ని తాను అర్థం చేసుకుంటున్నాని, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఇచ్చే నిధుల ద్వారా అభవృద్ధిలో కూడా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం ఉంది, గతంతో పోలిస్తే ఈ ప్రభుత్వంలో నిధులకు కొదవలేదన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం వెచ్చించే నిధులను సజావుగా ఖర్చు చెసేలా చూడాల్సిన బాధ్యత స్థానిక ప్రతినిధులపై ఉందన్నారు. పార్టీ బేషజాలు లేకుండా తెలంగాణ బాగు తరువాయి 2లో

# పోలీసులపై హక్కుల కమిషన్‌లో ఫిర్యాదులు

హైదరాబాద్: నగరంలోని బహదూర్‌పుర, జగిత్యాల జిల్లా సారంగపూర్, సిద్దిపేట జిల్లా కోహెడ పోలీసుల తీరుతో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయా ప్రాంతాలకు చెందిన బాధితులు మంగళవారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌పై కేసు నమోదు చేసేలా బహదూర్‌పుర పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ పాతబస్తీ గొల్లకిడికి, కబూతర్‌ఖానాకు చెందిన టి.నవనీత రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (హెచ్చార్సీ)ను ఆశ్రయించారు. కేసు విచారణకు స్వీకరించిన కమిషన్ నవంబరు 14లోపు సమగ్ర నివేదికను సమర్పించాలని చార్మినార్ ఏసీపీకి నోటీసులు జారీ చేసింది. గత నెల 5న ఆమె భర్త దిలీప్‌సింగ్ ఉద్యోగ విధులకు వెళుతుండగా బహదూర్‌పుర పోలీసు ఠాణా పరిధిలో అతి వేగంగా వచ్చిన ఆటో (నంబరు ఏపీ23 వై 2654) బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎడమకాలిలో రెండు చోట్ల ఎముక విరిగింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఇప్పటికే రెండు శస్త్రచికిత్సలు జరిగాయని బాధితురాలు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న బహదూర్‌పుర పోలీసులు ఆసుపత్రిలో నా భర్త వాంగ్మూలాన్ని, ఆటోడ్రైవర్‌పై ఫిర్యాదును స్వీకరించారన్నారు. కానీ డ్రైవర్‌పై మాత్రం కేసు నమోదు చేయడం లేదన్నారు. అక్కడున్న ఎస్సై శివకృష్ణ ఉద్దేశ్యపూర్వకంగా కేసు నమోదు చేయడం లేదని ఆమె కమిషన్‌కు వివరించారు. ప్రమాదం తరువాత తన భర్త అత్యంత బాధాకరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని, కుటుంబం వీధినపడిందని వాపోయారు. న్యాయం చేయాలని కమిషన్‌ను వేడుకున్నారు. తన భర్తపై తప్పుడు కేసులు పెట్టి చిత్రహింసలకు గురి చేశారంటూ సారంగపూర్ పోలీసులపై మేడిపల్లి మండలం, కట్లకుంటకు చెందిన బాధితురాలు ముస్కు కల్పన ఫిర్యాదు చేశారు. అక్టోబరు 25లోపు ఈ విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలంటూ కమిషన్ ఆ జిల్లా ఎస్పీని ఆదేశించింది.

కుటుంబపరమైన ఆస్తి తగాదాల్లో జోక్యం చేసుకోవడమే కాకుండా.. అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారంటూ కోహెడ పోలీసులపై రామచంద్రాపూర్‌కు చెందిన బత్తుల రాజు కమిషన్‌కు ఫిర్యాదు అందించారు. నవంబరు 14లోపు ఈ కేసుపై నివేదిక సమర్పించాలని కమిషన్ సిద్దిపేట పోలీసు కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది.

## ఉద్యాన మహోత్సవంలో పాల్గొన్న స్పీకర్



హైదరాబాద్: నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో కొనసాగుతున్న తెలంగాణ ఉద్యాన మహోత్సవాన్ని శాసనసభాపతి మధుసూదనాచారి సందర్శించారు. అక్కడి పలు స్టాళ్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ప్రదర్శనను ఇప్పటి దాకా దాదాపు 50వేల మంది సందర్శించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాల నుంచి ఆరొందల మంది రైతులు ప్రదర్శనకు రాగా వారికి సేంద్రియ సాగు పద్ధతిలో ఉద్యాన పంటల సాగు, అత్యధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు, పట్టు పురుగుల పెంపకంపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. 31 వరకు ప్రదర్శన ఉంటుందని అధికారులు తెలిపారు.

## రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్: రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ డా.ఎం.వి.రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిటీలో ఉండే సభ్యులు రైతులు, పట్టాదారులై ఉండాలన్నారు. జిల్లాలో 110 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, గ్రామ స్థాయి కమిటీలను తహసీల్దారు, ఎంపీడీఓ, వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. ప్రతి కమిటీలో 15 మంది సభ్యులు ఉండాలని, ఇందులో ఐదుగురు మహిళలు ఉండాలన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయి కమిటీలను ఆర్డీఓ, జిల్లా వ్యవసాయ అధికారి ఎంపిక చేస్తారన్నారు. సమావేశంలో జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి శోభారాణి, ఆర్డీఓలు మధుసూదన్, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నవ్విస్తే.. ధర ఏడిపిస్తోంది...

వెలిగండ్ల : కర్షకులు అహర్నిశలు కష్టించి పంటలు సాగు చేస్తున్నారు. తీరా పంట చేతికి వచ్చే సమయానికి ధరలు లేకపోతు న్నాయి. దీంతో ఉద్యాన పంటల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారు. మండలంలోని హుస్సేన్ పురం పంచాయతీ పరిధిలోని తమ్మినేనిపల్లిలో కర్నాటి వెంకటరెడ్డి అనే రైతు తనకున్న మూడు ఎకరాల పొలంలో ఒకటిన్నర లక్షల రూపాయలతో బొప్పాయి పంటను సాగు చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో టన్ను రూ.8 వేలు ఉండగా తీరా రెండు కోతల తర్వాత రూ.5 వేలకు దిగ జారింది. పంటను వ్యాపారులు కొనుగోలు చేయడానికి రావటం లేదు.

దీంతో చెట్లకే కాయలు పండిపోయాయి. విధి లేని పరి స్థితుల్లో పొలం లోనే పారపోస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ నానా అవస్థలు పడి సాగు చేశారు. దిగుబడులు మంచిగా వచ్చి ఆనం దించే లోపే.. ధర లేక ఇబ్బంది పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తైక్వాండో క్రీడాకారులకు బెల్టులు ప్రదానం

ఛత్రపురం : గంజాం జిల్లా తైక్వాండో అసోయేషన్ ఆధ్వ ర్యంలో ఛత్రపురంలోని పబ్లిక్ స్కూల్లో రంగు బెల్టుల పరీక్ష, పలు అంశాల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటైంది. ఇందులో జిల్లాలోని వివిధచోట్ల నుంచి 40 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలందించండి

డోన్ : రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని డోన్ డివిజన్ ఏడీఏ రాఘవరెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక పశు వైద్యశాల సమావేశ భవనంలో ఎంపీఈవోలు, ఆత్మ సిబ్బందితో శిక్షణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఏఏ పంటలు సాగు చేశారనేది గ్రామాల్లో తిరిగి తెలుసుకొని ఆన్‌లైన్ బుకింగ్‌లో నమోదు చేయాలన్నారు.

# సంఘ సేవతో కలిగే ఆనందం మాటల్లో వర్ణించలేం

## ఎన్‌టీఆర్ సేవా సమితి తొమ్మిదో వార్షికోత్సవాలు

**జమ్ముల జయలక్ష్మి**




బ్రహ్మపుర : సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడు ఎదుటి వారి ముఖాల్లో కనిపించే ఆనందం మాటల్లో వర్ణించలేమని, ఆ ఆనందానికి కొలబద్ధ లేదని రోలాండు విద్యాసంస్థల చైర్‌పర్సన్ జమ్ముల జయలక్ష్మి అన్నారు. స్థానిక ఎన్‌టీఆర్ సేవా సమితి తొమ్మిదో వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక ఖస్పావీధిలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ఆవరణలో జరిగిన వేడుకలకు అతిథిగా హాజరైన జయలక్ష్మి మాట్లాడుతూ సంఘ సేవతో కలిగే ఆనందం అనిర్వచనీయమైనదని చెప్పారు. ఎన్‌టీఆర్ సేవా సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆమె అభినందించారు. 'సేవా' సమితి పేరులోనే అర్థం, పరమార్థముందని చెప్పారు. ఎన్‌టీఆర్ సేవా సమితి సేవా కార్యక్రమాలను మరింత ముమ్మరంగా నిర్వహించాలని ఆమె కోరారు. మరో అతిథిగా హాజరైన యువ వైద్య నిపు ణుడు సునీల్ కుమార్ కోట మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వ్యక్తిత్వం గురించి మాట్లాడారు. ఆయన పేరిట సేవా సమితి చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ కోట ప్రేక్షకులకు పలు ఆరోగ్య సూత్రాలు వివరించారు. అతిథిగా పాల్గొన్న వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం అసోసియేట్ మేనేజింగ్ ట్రస్టీ జామి శ్రీనివాస రావు మాట్లాడుతూ సేవా సమితి భవన నిర్మాణానికి అవసరమయ్యే స్థలం సమకూర్చేందుకు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నానని హర్షధ్వానాల మధ్య తెలిపారు. సేవా సమితి గౌరవ సలహాదారు, వైద్యుడు జమ్ముల నారాయణరావు సమన్వయకర్తగా వ్యవహరించిన వేడుకల్లో సేవా సమితి అధ్యక్షుడు ఆర్.తిరుపతిరావు ప్రారంభోపన్యాసం చేయగా, కార్యదర్శి ఎస్.శ్రీనివాసరావు నివేదిక సమర్పించారు. ఈ సందఠరేగా వేడుకల్లో జమ్ముల నారాయణరావు, రాష్ట్రేతర తెలుగు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పూడిపెద్ది సత్యనారాయణ (బాబు)లను నిర్వాహకులు సత్కరించారు. సేవా సమితి నిర్వహించిన రంగవల్లుల పోటీల్లో విజేతలు, వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు అతిథులతోపాటు తూతిక గోపి, కార్పొరేటరు పోలాకి ఆశారాణి తదితరులు బహు మతులు, జ్ఞాపికలు అందజేశారు. అంతకుముందు జమ్ముల శైలజ ప్రార్థన గీతాన్ని ఆలపించారు. చివరిగా స్థానిక క్రేజీ స్టార్ డ్యాన్స్ అకాడమీ ఔత్సాహిక కళాకారులు ఆధునిక నాట్యాలతో అలరించగా, బీఎస్ఎస్ఆర్ బ ృందం గాయనీ, గాయకులు మధుర గీతాలు ఆలపించారు. వేడుకల్లో కాశీబుగ్గకు చెందిన ఈశ్వర పాత్ర్ ధ్వన్య నుకరణ, మాట్లాడే బొమ్మతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. సేవా సమితి ప్రతినిధులు సీహెచ్.చక్రధరరావు, ఏ.లక్ష్మీప్రసాద్ ఇతర ప్రతినిధులు సహకరించారు. వేడుకలకు పలువురు స్థానిక కార్పొరేటర్లు, తెలుగు సంస్థల ప్రతినిధులు, సేవా సమితి ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## మాతృభాషను మరవద్దు

పగిడ్యాల: ఆంగ్లంపై మోజుతో మాతృభాషను నిర్లక్ష్యం చెయ్యరాదని మండల విద్యాధికారి సుభాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఎంత సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా మాతృభాషను మాత్రం మరువరాదని వివరించారు. అనంతరం తెలుగు సీనియర్ అధ్యాపకురాలు దస్తగిరమ్మ తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డూ రూ.2 లక్షలు

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలంలోని నిడి ముసలి గ్రామంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద నిర్వాహకులు పెట్టిన 12 కిలోల లడ్డూకి వేలం నిర్వహించగా పలువురు పోటీ పడ్డారు. చివరికి అదే గ్రామానికి చెందిన కోట రాధాకృష్ణారెడ్డి అందరికన్న అధికంగా రూ.2 లక్షలకు పాడి దక్కించుకున్నారు. గత ఏడాది ఇక్కడే లడ్డు వేలాం నిర్వహించగా రూ.1.82 లక్షలకు పాడారు. ఈఏడాది అదనంగా రూ.18 వేలు పెరిగింది.

## గ్రామంలో మద్య నిషేధానికి తీర్మానం



కంప్లి : ముద్దాపుర గ్రామ పంచాయతీ పరిధిలో మద్య నిషేధానికి గ్రామ పంచా యతీ తీర్మానించింది. అధ్యక్షురాలు ఎం.ఎస్. మాంతమ్మ అధ్య క్షతన జరిగిన సమా వేశంలో సభ్యులు ఏకగ్రీవంగా మద్య నిషేధానికి అంగీక రించారు. పంచాయతీ పరిధి లోని 10.ముద్దాపుర, బెళగోడు హాళ, కణవి తిమ్మలాపుర, ప్రభు క్యాంపు, యల్లమ్మక్యాంపు గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు అధికమయ్యాయి. గ్రామాల్లో దండోరా వేయించి మద్యం విక్రయా లకు అడ్డుకట్ట వేయాలని నిర్ణయించారు. ప్రభు క్యాంపులో రోడ్లు వేశారు. మురికికాల్వలు నిర్మించలేదు. వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరుతుంది. మరికొన్ని చోట్ల మురికికాల్వలు నిండిపోయి మురుగు వీధుల్లో పారుతుంది. వర్షాకాలం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. తగు చర్యలు తీసుకోవాలని అక్కడి సభ్యులు సమావేశం దృష్టికి తెచ్చారు. అభివృద్ధి అధికారి బీర లింగ మాట్లాడుతూ పంచాయతీకి నిర్వహణ ఖర్చులు అధికమవుతున్న దృష్ట్యా ఈ సారి ఇంటి పన్ను పెంచామన్నారు. ప్రభుక్యాంపులో ఇంటి పన్ను వసూలు చేసి ఆ నిధులతో అక్కడే పనులు చేపడతామని తెలిపారు. ముద్దాపురలో మరో 150 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తే గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తవుతుంది. గాంధీ జయంతిలోపు వాటిని సైతం పూర్తి చేస్తామన్నారు. అనంతరం వివిధ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఉపాధ్యక్షుడు ఉమేష్, కార్యదర్శి హను మంతప్ప, తాయణ్ణ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## జనజీవనం అతలాకుతలం

కాసేపటికే భారీ వర్షం మొదలైంది. దీంతో స్కూళ్లు, ఆఫీసులు మూసేసి చిన్నారులు, ఉద్యోగులను ఇంటికి వెళ్లాలని యాజమాన్యాలు సూచించాయి. అయితే అప్పటికే వర్షం తీవ్రరూపం దాల్చింది. ఎటుచూసినా వరదనీరే.. బయటకు వెళ్లే పరిస్థితి లేకపోయింది. దీంతో చాలా మంది ఉద్యోగులు రాత్రంతా ఆఫీసుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొందరు సమీపంలోని తమ బంధువులు, సహ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లారు. బుధవారం ఉదయం వర్షం కాస్త తగ్గుముఖం పట్టడంతో ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇళ్లకు బయల్దేరారు. ముంబయి వ్యాప్తంగా నేడు విద్యాసంస్థలు, కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

మరోవైపు వరదల నేపథ్యంలో క్యాబ్ సర్వీసులు ఓలా, ఉబర్‌లు ఛార్జీలను తగ్గించాయి. పూల్ సర్వీసులను ఉచితంగా అందిస్తామని ప్రకటించాయి. కాగా.. వరద బాధితుల కోసం భారత నేవీ సిబ్బంది కమ్యూనిటీ కిచెన్లు, ఫుడ్ కౌంటర్లను తెరిచారు.

## లోక్‌పాల్‌పై జాప్యం తగదు

స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కేంద్రంలో ఎన్డీయే అధికారం చేపట్టి మూడేళ్ళ పూర్తయినప్పటికీ లోక్‌పాల్ నియామకంలో తాత్సారం జరుగుతోందని హజారే ఆరోపించారు. ప్రభుత్వ ఉదాసీనతకు వ్యతిరేకంగా పోరాడుతామని స్పష్టం చేశారు. లోక్‌పాల్‌తో పాటు ఆహార భద్రత, రైతు సంక్షేమం గురించి వివరిస్తున్న స్వామినాథన్ కమిషన్ నివేదిక అమలు కోసం కూడా తాము ఉద్యమిస్తామని పేర్కొన్నారు. భారతదేశాన్ని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జరిగిన చరిత్రాత్మక ఉద్యమానికి ఆరేళ్ళు పూర్తయిందని, ఇప్పటికీ ప్రభుత్వం అవినీతిని అంతమొందించేందుకు తగిన పటిష్ట చట్టాన్ని రూపొందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో లోక్‌పాల్‌ను, ప్రతి రాష్ట్రంలోనూ లోకాయుక్తను నియమించాలని, అవినీతి భరతం పట్టేందుకు సిటిజన్స్ చార్టర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నా హజారే సన్నిహిత వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించిన ఇతర వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపాయి.

## ఆధార్‌పై కేంద్ర నిర్ణయం...

తప్పనిసరిగా ఆధార్ వివరాలను సమర్పించాలని, ఆధార్ నమోదుకు గడువు సెప్టెంబరు 30 అని ప్రభుత్వం చెప్తోందని, అందువల్ల తమ పిటిషన్లపై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వం ఆధార్ నమోదు గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించడంతో తదుపరి విచారణను నవంబరు మొదటి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు తెలిపింది.

## పరిటాల రవి ఆశయాలు నెరవేరుస్తాం

నివాళులర్పించి రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సునీత మాట్లాడుతూ.. రవి 60వ ఏట షష్ఠిపూర్తి చేసుకోవాల్సిన సందర్భంలో నివాళులర్పించడం బాధగా ఉందన్నారు. రవి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి దేవినేని మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాటాలు చేసిన నాయకుడిని కాంగ్రెస్ పార్టీ హయాంలో హత్య చేశారని.. ఆ సంస్కృతిని ఇప్పటికైనా విడనాడాలన్నారు.

## జిల్లా, మండల పరిషత్‌ల నిధుల మంజూరుకు కృషి

పడాలన్నదే ఆశయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా పాత ఉమ్మడి జిల్లాల్లో వైద్య కళాశాలల ఏర్పాటు అంచెలంచెలుగా జరుగుతుందన్నారు. గతంలో కేవలం రెండు వైద్య కళాశాలలే ఉండేవని, తెలంగాణ ఉద్యమం అనంతరం నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో వాటిని ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి హామీకి అనుగుణంగా కళాశాల ఏర్పడుతుందని, దాని ద్వారానే వైద్య పరంగా సేవలు పెరుగుతాయన్నారు. సమైక్య రాష్ట్రంలో అభివృద్ధి రూపాయి ఖర్చు చెస్తే తమ ప్రభుత్వం ప్రస్తుతం రెండు మూడు రూపాయలు ఖర్చు చేస్తున్నామన్నారు. వచ్చే నాలుగు నెలల్లో ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఫర్నిచర్‌ను కార్పొరేట్ స్థాయిలో సమకూరుస్తామన్నారు. వైద్య పరంగా కరీంనగర్ జిల్లాలో సౌకర్యాల కల్పనకు రూ.10 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఉమ్మడి జిల్లాలోని మిగిలిన జిల్లాలకూ మరో రూ.30 కోట్లు విడుదల చేస్తామని ప్రకటించారు. మల్యాలలో కొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసే రైతు సమన్వయ సమితిల విషయంలో సమర్థవంతులైన వారిని ఎంపిక చేస్తామని, అలా చేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఖరీఫ్‌లో అందరికి రుణాలు అందేలా బ్యాంకర్లతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. కాలువలను ఆధునీకరించి 2018 నాటికి చివరి భూములకు కూడా నీరందించేలా చర్యలు చేపడతామన్నారు. జడ్పీ సమావేశంలో పలువురి అభిప్రాయాలివి.

### *మీ నాయకత్వంలో కేంద్ర మంత్రిని కలుద్దాం*
### *జడ్పీ ఛైర్‌పర్సన్ ఉమ*

గత మూడేళ్లుగా జడ్పీకి నిధుల కొరత ఏర్పడింది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఏటా రూ.140 కోట్లు సమకూరేవి. అభివృద్ధి కూడా జరిగింది. ఇప్పుడు నిధులు రావడం లేదు. సభ్యులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నారు. మీ నాయకత్వంలో 10 మందితో కూడిన ఒక ప్రతినిధి బృందం కేంద్ర మంత్రిని కలవాలని నిర్ణయించాం. మరో రెండేళ్లు పాలకవర్గం ఉంటుంది కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకరావాల్సిన అవసరముంది. వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధుల ఫోన్‌లకు స్పందించడం లేదు. ఇది మంచి పద్ధతి కాదు. దీన్ని పునరావృతం గాకుండా చూసుకోవాలి. భూపాల్‌పల్లి, సిద్దిపేట, వరంగల్ అర్బన్‌కు చెందిన అధికారులు జడ్పీ సమావేశాలకు హాజరుకావడం లేదు. మిగిలిన జిల్లాలకు సంబంధించి కొందరు పాలనాధికారులు మాత్రమే హాజరవుతున్నారు ఈవిషయంలో మీరు జోక్యం చేసుకుని వారందరూ హాజరయ్యేలా చూడాలి.

### రాష్ట్రం నిధులివ్వాలి
### ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

కేంద్ర మంత్రిని కలువడంలో అభ్యంతరం లేదు. రాష్ట్రం నుంచి స్థానిక సంస్థలకు హక్కుగా రావాల్సిన నిధులను విడుదల చేయాలి. ఈవిషయంలో ఆర్థిక మంత్రి రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి వివరించాలి. స్టాంపుడ్యూటీ, సీనరేజి, తలసరి ఆదాయం వంటి పద్దుల కింద రావాల్సిన నిధులు వెంటనే విడుదల చేయాలి. జగిత్యాల ప్రాంతంలో అర్హులైన 3వేల మంది రైతులకు రావాల్సిన రుణమాఫీ రాలేదు. తక్షణమే ఇప్పించాలి. ఖరీఫ్‌లో కేవలం 30 శాతం మాత్రమే బ్యాంకులు రుణాలిచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ, యూబీఐలలో రుణమాఫీ అమలు కావడం లేదు. ఎస్బీఐ 50 శాతం మాత్రమే అమలు చేస్తుంది.

## నీటి వినియోగ ప్రణాళిక

భవన్‌లో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. అదేరోజు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో వ్యవసాయాధికారులతో సమావేశం ఉంటుందని వెల్లడించారు. ఈ సమావేశంలో తాను ప్రారంభోపన్యాసం చేసిన తరువాత కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి వ్యవసాయశాఖకు ప్రత్యేక బడ్జెట్ ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు సింగూరు జలాలను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నల్లగొండ తాగునీటి అవసరాలకు నాగార్జునసాగర్ నుంచి అక్కంపల్లి ద్వారా నీటిని అందించాలని చెప్పారు. వ్యవసాయం, నీటిపారుదల, మిషన్ భగీరథ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సంయుక్త సమీక్షా సమావేశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ప్రగతిభవన్‌లో నిర్వహించారు. గోదావరి, కృష్ణా నదులద్వారా అందుబాటులోకి వచ్చే జలాలను మంచినీరు, సాగునీరు, విద్యుత్, పారిశ్రామిక అవసరాలకోసం సమర్థంగా వాడుకునే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

### మంచినీటికి అధిక ప్రాధాన్యం

ప్రాజెక్టుల నీటిలో మంచినీటికి అధిక ప్రాధాన్యమిస్తాం. ఇందుకోసం అన్ని రిజర్వాయర్లలో 10% నీటిని మంచినీటికి రిజర్వుచేశాం. ఆ నీటిని సమర్థంగా వాడుకోవాలి. వచ్చే ఏడాదినాటికి కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు అందుబాటులోకి వస్తాయి. కాళేశ్వరం ద్వారా పాత వరంగల్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలతోపాటు హైదరాబాద్ నగరానికి తాగునీరు అందుతుంది. కాబట్టి మిషన్ భగీరథ అధికారులు రెండు రకాల ప్రణాళికలను సిద్ధంచేసుకోవాలి. ఇప్పుడున్న నీటి లభ్యత, వనరులను బట్టి వచ్చే ఏడాది జూలై నాటికి ఉండే పరిస్థితిని అంచనా వేసి ప్రణాళిక సిద్ధంచేయాలి. కాళేశ్వరం నీరు అందుబాటులోకి వచ్చిన తర్వాత శాశ్వత ప్రణాళిక వేసుకోవాలి. హైదరాబాద్‌తోపాటు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలవారీగా లెక్కలు వేసుకుని, ఎన్ని నీళ్లు కావాలో అన్ని నీళ్లు తీసుకుని మంచినీరుగా అందివ్వాలి అని సీఎం సూచించారు.

## హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## సీపీఎస్‌ను రద్దుచేయాలి

హైదరాబాద్ : ఉద్యోగుల్లో అభద్రతా భావం కలిగిస్తున్న కాంట్రిబ్యూటరి పింఛను విధానాన్ని వెంటనే రద్దుచేయాలని టీఎన్జీఓల సంఘం జిల్లాఅధ్యక్షుడు సంద అశోక్, గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రాజేందర్ దేశ్‌పాండేలు డిమాండ్ చేశారు. సీపీఎస్ విధాన రద్దుపై చేపట్టబోయే నిరసన కార్యక్రమాల గోడప్రతులను టీన్జీఓల సంఘ భవనంలో విడుదలచేశారు. వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం 11 గంటలకు పాలనాప్రాంగణం నుంచి మోటారు బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అదే విధంగా సెప్టెంబర్ ఒకటిన మధ్యాహ్నా భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు వనజారెడ్డి, నవీన్‌కుమార్, తిరుమల్‌రెడ్డి, గోపి, సుజాత, సాహెబ్‌రావు, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యవంతమైన జీవనం




కొడిపల్లి: సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని డాక్టర్ రామానాయుడు గ్రామీణాభివృద్ధి విద్యా సంస్థ డైరెక్టర్ అర్జున్‌రావు సూచించారు. కొడిపల్లి మండలం తునికి గ్రామ శివారులోని డాక్టర్ రామానాయుడు గ్రామీణాభివృద్ధి విద్యాసంస్థ ఆవరణలో జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సేంద్రియ సాగుపై రైతులకు శిక్షణనిచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్, వ్యవసాయశాఖ కొడిపల్లి డివిజన్ సహాయ సంచాలకురాలు ఆదిలక్ష్మీ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అర్జున్‌రావు మాట్లాడుతూ పూర్వకాలంలో రైతులు సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు పండించే వారని గుర్తుచేశారు. విచ్చలవిడిగా పురుగు మందులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం లేకుండా పోయింద న్నారు. సేంద్రియ ఎరువులను తయారు చేసు కొని ఉపయోగిస్తే సాగుఖర్చు తగ్గి అధిక దిగుబడి వస్తుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్ మాట్లాడుతూ రైతులను సేంద్రియ సాగు దిశగా మళ్లించడానికే ఈ శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు రెండో విడత శిక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. రసాయనాలను క్రమక్రమంగా తగ్గించే దిశగా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. రసాయన రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా ఏడు రోజులపాటు జిల్లాలోని రైతులందరికి మండ లాల వారీగా శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం రైతులకు ప్రయోగాత్మకంగా కషా యాల తయారీ గురించి చూపిస్తామన్నారు. రిసోర్స్‌పర్సన్లుగా జాతీయ వ్యవసాయ విస్తరణ కేంద్రం నుంచి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్ నాగరాజు, గ్రామీణ భారతి స్వచ్ఛంద సంస్థ నుంచి వచ్చిన డాక్టర్ ఎల్లారెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్త ముకుందం వ్యవహరించారు. వ్యవసాయాధికారులు రాజు, నుస్రత్, యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరసన



ఖమ్మం : 2012కు పూర్వం పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఉన్నత న్యాయస్థానాల నుంచి జిల్లా కోర్టులకు వచ్చిన సర్క్యులర్‌ను నిరసిస్తూ ఖమ్మం కోర్టులో న్యాయ వాదులు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు. జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో న్యాయ వాదు లు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్టాభీ మాట్లా డుతూ 2012లోపు ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, 2012 తర్వాత కేసులను 6నెలలు వాయిదా చేయమనటం వల్ల అనేక తప్పిదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సర్క్యులర్‌లు ఇచ్చి కేసులు పరిష్కరించ మనటం దారుణమన్నారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందన్నారు. కేసు తీర్పుల్లో నాణ్యత లోపిస్తుం దని, కక్షిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. సర్క్యులర్‌లను వెనక్కి తీసుకునేం త వరకు ఉద్యమం చేస్తామన్నారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 1న కోర్టులో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతామన్నారు. కార్య క్రమంలో బార్ సభ్యులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

## పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి

భువనగిరి : పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.రఘునందన్ డిమాండ్ చేశారు. జాక్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసన ప్రదర్శనలో మాట్లాడారు. 2004 నుంచి కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నప్పటికి, ఈ విషయంలో రాష్ట్రాలకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.20లక్షల మంది ఉద్యోగులు సీపీఎస్ పెన్షన్ స్కీం కింద పనిచేస్తున్నారని అన్నారు. సీపీఎస్‌తో నేడు ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌తో తీవ్ర ఇబ్బందులు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్ రద్దుకు రాజకీయంగా నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని పాలకులు పాత పింఛన్ విధానాన్ని అమలు పర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, అంజన్‌కుమార్, క్రాంతి, కలీమొద్దీన్, వీరస్వామి, పాల్గొన్నారు.

## తెలుగు పదాలనే వాడాలి

డిచ్‌పల్లి : సినారెకు చైతన్యం, క్రమశిక్షణ ఎక్కువని ఆచార్య సూర్య ప్రకాష్ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయనశాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్ఞానపీఠ అవార్డుగ్రహీత సి.నారాయణరెడ్డి సాహిత్య స్మారకోపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగు పదాలనే వాడుకలో ప్రయోగించాలని సూచించారు. సినారె పుట్టిన హనుమాజీపేటను ప్రభుత్వం నారాయణరెడ్డిపేటగా మార్చిందన్నారు. నవ్వని పువ్వు నుంచి కలం అలిగింది వరకు ఆయన 87 పుస్తకాలు రాశారన్నారు. రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భాషల్లోకి అనువాదమైందని, అగ్రేసరంగా సినారే ఆలోచనలు ఉండేవని గుర్తు చేశారు. చాంగునే బంగారు సినారె అనే కవితను సూర్యప్రకాష్ చదివి వినిపించారు. విశిష్ట అతిథి వి.పి.చందన్‌రావు మాట్లాడుతూ... తప్పు ఎవడు చేస్తాడు అంటే ఒప్పు చేయాలనే ప్రయత్నం చేసేవాడని సినారె అనేవారన్నారు. భాష ఏదైనా అందులో అణిగి ఉండేవి చత్కృతులన్నారు. ప్రపంచ సాహితీ సౌందర్యమంతా ఉర్దూలో ఉందనేవరాన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సభలో సభాధ్యక్షుడు కనకయ్య, తెలుగుశాఖ అధ్యాపకులు త్రివేణి, లావణ్య, లక్ష్మణ చక్రవర్తి, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబరు 6, 7 తేదీల్లో కళాఉత్సవ్

ఖమ్మం : భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వశాఖ ఆదేశానుసారం, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సంచాలకుల, డైరెక్టర్ ఆదేశానుసారం ఈనెల6, 7తేదీల్లో జిల్లాస్థాయిలో కళాఉత్సవ్ నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.విజయలక్ష్మిబాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఈఉత్సవ్‌ను ఖమ్మం నగరంలోని ప్రభుత్వ విద్యాశిక్షణ సంస్థ(డైట్) టేకులపల్లిలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. కళా ఉత్సవ్-2017లో ప్రధాన థీమ్ ఏక్ భారత్-శ్రేష్టభారత్‌లో నాలుగు అంశాలైన సంగీతం, నృత్యం, థియేటర్ ఆర్ట్, విజువల్ ఆర్ట్‌లు ముఖ్యంగా గిరిజన, జానపద, సంప్రదాయ కళారూపాలు ప్రతిబింబించే విధంగా ఉండాలని తెలిపారు. దీనిలో 9, 10, 11, 12తరగతుల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. సంగీతం, నృత్యంకు 8మంది చొప్పున, థియేటర్ ఆర్ట్‌కు 10మంది, విజువల్ ఆర్ట్‌కు నలుగురి చొప్పున మాత్రమే ఉండాలని, ఆసక్తిగత అన్ని పాఠశాలలలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు విద్యార్థులు పాల్గొనవచ్చు. పోటీల్లో పాల్గొనే వారు ముందుగానే డైట్ ప్రిన్సిపల్‌కు నమోదు చేసుకోవాలని విజయలక్ష్మిబాయి సూచించారు. జిల్లా స్థాయిలో ఎంపిక అయిన వారు రాష్ట్రస్థాయి కళాఉత్సవ్‌కు సెప్టెంబరు 12నుంచి 16వరకు హైదరాబాద్‌లో పాల్గొనాల్సి ఉంటుందని తెలిపారు.

## నగర పంచాయతీలో రూ 81.99లక్షల దుర్వినియోగం

### ఏఈ, ముగ్గురు గుత్తేదారుల అరెస్టు



అయిజ : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ నగరపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై అయిజ పోలీసులు ఒక అధికారి, ముగ్గురు గుత్తేదారులను అరెస్టు చేశారు. గద్వాల డీఎస్పీ బాలకోటి తెలిపిన వివరాల ప్రకారం.. 2015 ఏప్రిల్ నుంచి 2016 మార్చి వరకు ఏడాది కాలంలో నగర పంచాయతీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, పైప్ లైన్లు తదితర అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 88.99 లక్షలు ఖర్చు చేయగా అందులో కేవలం రూ.7 లక్షల పనులకు మాత్రమే బిల్లులు సక్రమంగా ఉన్నాయని తేలింది. మిగిలిన రూ.81.99 లక్షలకు రికార్డులు సక్రమంగా లేకపోవడం, కొన్ని పనులు చేయకుండానే బిల్లులు ఎత్తడం, మరికొన్ని పనులు అసంపూర్తిగా చేసి బిల్లులు ఎత్తడం చేశారు. దీనికారణంగా అయిజ నగరపంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్, తహశీల్దార్ పనులపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. దీనిలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ రాజేశ్వరి తండ్రి గుత్తేదారు గోవిందు, కడప జిల్లా రాయచోటికి చెందిన మయూరి కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన గుత్తేదారు సుబ్బారెడ్డి, అయిజకు చెందిన గుత్తేదారు వెంకట్రాములు, ప్రస్తుతం నారాయణ పేట పురపాలికలో ఏఈగా పనిచేస్తున్న ఖాజా హుసేన్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని వివరించారు. అంతేకాకుండా ఇందులో ఇంకా అధికారులు, బయటి వ్యక్తులు ఎవరైనా ఉన్నారనేది దర్యాప్తు చేస్తున్నామని నిజమని తేలితే వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సీఐ వెంకటేశ్వర్‌రావు, అయిజ ఎస్సై బాల వెంకటరమణ పాల్గొన్నారు.

## అంతరించిపోతున్న కళలకు జీవం ఘనంగా జానపద జాతర

భువనగిరి : అంతరించి పోతున్న జానపద కళలను ప్రభుత్వం ఆదరిస్తుందని జేసీ రవినా యక్ అన్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తితిదే కల్యాణ మంటపంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జానపద జాతర కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. తెలంగాణకు జానపద కళలు పుట్టినిల్లని, ప్రభుత్వం జానపద కళలకు మొదటి ప్రాధాన్యమిచ్చే క్రమంలో తొలిసారిగా సాంస్కృతి క సారథులను నియమించిందన్నారు. అణగారిన జానపద కళాకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్‌జీవోస్ సహ అధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి జగదీష్, అదనపు అధికారి వెంక టేశ్వర్లు, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, జిల్లా సాంస్కృతిక సారథి సమన్వయకర్త జహంగీర్, కొండల్, సంజీవ్‌నాయక్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు సంజయ్, నాయకుడు భట్టు రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఒగ్గు డోలు, చిందు, యక్షగానంతో పాటు సాంస్కృతిక సారథుల కళారూపాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జిల్లా కేంద్రంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాకారుల నిర్వహించిన ర్యాలీ, ప్రదర్శన పండుగ వాతావరణంలో జరిగింది. జూనియర్ కళాశాల నుంచి టీటీడి కళావేదిక వరకు సాగిన ఈ ర్యాలీలో చిందు, యక్షగాణం, కోలాటం, డప్పు, డోలు వాయిద్య కళాకారులు, సాంస్కృతిక సారథులు పాల్గొని వారి వారి కళలను ప్రదర్శిస్తూ ఆనందోత్సాహల మద్య ర్యాలీ సాగింది. ప్రజలు దారి పొడవున ప్రదర్శనను తిలకించారు. సుమారు, గంటన్నర పాటు ఈ ప్రదర్శన కొనసాగింది.


## సంకల్పంతో నవభారత నిర్మాణం సాధిద్దాం

డిచ్‌పల్లి : ప్రధానమంత్రి మోదీ ప్రవేశపెట్టిన నవభారత నిర్మాణాన్ని సంకల్పంతో సాధిద్దామని బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య పేర్కొన్నారు. డిచ్‌పల్లి పోలీసు బెటాలియన్, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సంయుక్తంగా క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమాండెంట్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో వినోద్‌కుమార్, సహాయ కమాండెంట్ దేవిదాస్, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో సురేందర్, జడ్పీటీసీ సభ్యురాలు అరుణ, యువత అధ్యక్షుడు సాయిబాబా పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో విద్యకే ప్రాధాన్యం

### 12 కళాశాలల సొంత భవనాలకు నిధులు మంజూరు

### - విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి




మంచిర్యాల: రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి నిర్మల్, మంచిర్యాల జిల్లాలో పర్యటించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ బాలురు, బాలికల కళాశాలల నూతన భవన నిర్మాణాలను ఆయన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన తెలంగాణ రాష్ట్రంలో విద్యకు ఇస్తున్న ప్రాధాన్యం వివరించారు. ఉమ్మడిజిల్లాలో 12 కళాశాలలకు సొంత భవనాల నిర్మాణాల కోసం ఒక్కో కళాశాలకు రూ.2.25 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. డీఎస్సీ ప్రకటనపై భాజపా నాయకులు ఆందోళనకు సిద్ధమవ్వగా పోలీసులు వారిని ముందస్తుగానే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 1.15కు జన్నారం చేరుకున్న శ్రీహరికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తెరాస నాయకులు ఘనస్వాగతం పలికారు. జన్నారంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించిన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలల్లో మధ్యాహ్నాభోజనం అమలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

అనంతరం మంచిర్యాల మీదుగా కాసిపేటకు చేరుకున్న ఆయన కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. సాయంత్రం 6.30 గంటలకు మంచిర్యాలకు వచ్చిన శ్రీహరి జిల్లాకేంద్రంలోని అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అనంతరం గ్రంథాలయంలో ఆయన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, విప్ ఓదెలు, ఎంపీ సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీష్, పాలనాధికారి ఆర్వీ కర్ణన్, డీసీపీ జాన్‌వెస్లీలతో కలిసి అల్పాహారం చేసి తేనీరు తాగారు. ఇందులో భాగంగా ఎంపీ సుమన్ ఉమ్మడిజిల్లాలోని కళాశాలలను కేయూ నుంచి టీయూ, ఎస్‌యూలకు మారుస్తున్న విధానంపై మంత్రి శ్రీహరితో మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాలలలో ప్రభుత్వ స్థలాలు కేటాయించి అంబేడ్కర్ స్టడీ సర్కిల్‌లకు శాశ్వత భవనాలు ఏర్పాటుచేయాలని ఎంపీ సుమన్ ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఏబీవీపీ నాయకులు మంచిర్యాల, కుమురంభీం జిల్లాలను కేయూలోనే కొనసాగించాలని, పండిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌యూపీపీ నాయకులు కడియంకు వినతిపత్రాలు అందించారు. పర్యటన ముగించుకొని వెళ్తున్న కడియం శ్రీహరికి కాన్వాయ్ పక్కన కొంతమంది అభ్యర్థులు వీ వాంట్ డీఎస్సీ నినాదాలతో తెలిపిన నిరసన మినహా ఉపముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా ముగిసింది.

## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ప్రమాణాలతో బోధించాలి

### డిగ్రీ కళాశాలల అభివృద్ధి కమిటీ సమావేశంలో కలెక్టర్



ఖమ్మం : జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఉత్తమ ప్రమాణాలతో విద్యార్థులకు బోధించాలని కలెక్టర్ లోకేశ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లోని తన మందిరంలో నిర్వహించిన డిగ్రీ కళాశాలల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాలలో రాష్ట్రీయ ఉశ్చత (రూసా) శిక్షణ అభియాన్ ద్వారా మంజూరైన నిధులతో చేపడుతున్న భవన నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు సెప్టెంబరు మొదటి వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన నిధులకు సంబంధించి ఖర్చుల వివరాలను అంశాలవారీగా సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు అందించాలని డీఈఈని ఆదేశించారు. నేలకొండపల్లి కళాశాలలో ఆంగ్ల బోధనకు అతిథి అధ్యాపకుల్ని నియమించటానికి, మూడు నెలలకు నిధులు మంజూరుకు అనుమతించారు. సత్తుపల్లి డిగ్రీ కళాశాల బాలికల వసతిగృహ సముదాయం, ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న అదనపు భవనాల్లో విద్యార్థినుల వసతి గృహాన్ని ప్రారంభించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. విద్యార్థినులకు అవసరమైన న్యాప్‌కిన్స్‌ను తక్కువ ధరకు అందించటానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని కళాశాలల్లో డిజిటల్ లైబ్రరీలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు చేపట్టనుందని కళాశాలల్లోని లైబ్రరీల్లో విద్యార్థులకు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు గత సంవత్సరం మంజూరైన భవన నిర్మాణం, మరుగుదొడ్లు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. వివిధ కళాశాలల్లో ఖాళీగా ఉన్న కార్యాలయ సబార్డినేట్ పోస్టులకు సంబంధించి రోస్టర్ పాయింట్స్ పొందుపరిచి వివరాలు సమర్పించాలన్నారు. కారుణ్య నియామకాల ద్వారా ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. కళాశాల వసతి గృహాల్లో మరుగుదొడ్లు, లైటింగ్, నీటి సరఫరా వంటి సదుపాయాలు సమకూర్చాలని చెప్పారు. ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రయ్య సమన్వయంతో జరిగిన సమావేశంలో సత్తుపల్లి కళాశాల ప్రిన్సిపల్ నర్సింహారావు, ఖమ్మం మహిళా కళాశాల ప్రిన్సిపల్ మాధురి, నేలకొండపల్లి, మధిర కళాశాలల ప్రిన్సిపల్స్ పద్మావతి, లలితాబాయి, బీసీ సంక్షేమ అధికారి హృషీకేశ్‌రెడ్డి, వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### తస్మాత్ జాగ్రత్త!

మన ప్రయోజనాల పరిరక్షణకు సొంత విధానాలను ఏమేర అనుసరించగలదనేది ప్రధానం. అమెరికా పాకిస్థాన్‌ను దూరంగా పెట్టి, భారత్‌కు మద్దతు ఇవ్వడం పట్ల మన విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వెలిబుచ్చింది. కానీ ఈ మద్దతు వెనుక గల ఉద్దేశాన్ని కూడా గ్రహించాలె. భారత్‌ను సైనికంగా అఫ్ఘానిస్థాన్ రొంపిలోకి దింపే ప్రమాదం ఉన్నది. ఇప్పటికే నామమాత్రంగా ఉన్న సైనిక సహకారాన్ని పెంచే విధంగా ఒత్తిడి తేవచ్చు. నాటోయేతర మిత్రపక్షంగా దక్షిణాసియాలో అమెరికా ప్రయోజనాల ను కాపాడటం భారత్ బాధ్యతగా మారిపోవచ్చు. అందువల్ల భారత్ జాగ్రత్తగా వ్యవహరించాలె. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల ప్రకటించిన దక్షిణాసియా విధానం ప్రచ్ఛన్న యుద్ధానంతరం మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉన్నది. పాకిస్థాన్‌ను ఇరుకున పెట్టి భారత్‌వైపు స్పష్టమైన మొగ్గును ప్రకటించింది. కానీ అఫ్ఘానిస్థాన్ విధానమే ఆశ్చర్యం కలిగిస్తున్నది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో అఫ్ఘానిస్థాన్‌లో సైనిక చర్యకు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రజాభిప్రాయం కూడా అఫ్ఘానిస్థాన్‌లో యుద్ధానికి త్వరగా ముగింపు పలుకాలనే రీతిలో ఉన్నది. కానీ అధికారం చేపట్టిన తరువాత ఇప్పుడు మరింత మొండి వైఖరిని ప్రదర్శిస్తున్నారు. అఫ్ఘానిస్థాన్ నుంచి నిర్ణీత కాల వ్యవధిలో దళాలను ఉపసంహరించుకోవాలనేది ఇప్పటివరకు అనుసరిస్తున్న విధానం. అది ఎప్పుడు సాధ్యమవుతుందో తెలువదు కానీ, సాధ్యమైనంత తొందరగా ఆ యుద్ధం నుంచి బయటపడాలనే అభిప్రాయమే బలంగా ఉండేది. కానీ ఇప్పుడు ట్రంప్ నిర్ణీత కాల వ్యవధి అంటూ ఏమీ ఉండదని అంటున్నారు. అక్కడి పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రంప్ ఈ నిర్ణయానికి రావడానికి కూడా కారణం ఉన్నది. ఇరాక్‌లో మాదిరిగా తమ దళాలను ఉపసంహరించుకుంటే ఆ శూన్యాన్ని ఉగ్రవాద శక్తులు భర్తీ చేస్తాయనే ఆందోళన అమెరికాకు ఉన్నది. కానీ అమెరికా ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉన్నది. సంక్షేమ విధానాలు సన్నగిల్లిపోతున్నాయి. ఈ నేపథ్యంలో యుద్ధ వ్యయాన్ని ఎట్లా భర్తీ చేస్తారనేది పెద్ద సమస్య. యుద్ధం మొదలుపెట్టారు కనుక లబ్ధి జరిగే రీతిలో గౌరవంగా బయటపడాలె. కానీ గతంతో పోలిస్తే తాలిబన్లు అఫ్ఘానిస్థాన్ అంతటికీ విస్తరించారు. అటు ఇరాన్ ఇటు చైనా, రష్యా కాచుకొని ఉన్నాయి. ఈ పరిస్థితులలో యుద్ధభారాన్ని మిత్ర పక్షాలపై మోపాలనేది ట్రంప్ ఆలోచనగా కనిపిస్తున్నది. అమెరికాతో భారత్‌కు వాణిజ్య మిగులు ఉన్నది కనుక, అఫ్ఘానిస్థాన్ అభివృద్ధికి తోడ్పడాలని ట్రంప్ పక్కా వ్యాపారి తరహాలో వ్యాఖ్యానించడం గమనార్హం. అఫ్ఘానిస్థాన్ మధ్య ఆసియా, దక్షిణాసియా, పశ్చిమాసియాలో ప్రాబల్యం కాపాడుకోవడాని కి కీలకం. కానీ అఫ్ఘానిస్థాన్- పాకిస్థాన్ ప్రాంతం తాలిబన్లు, ఐఎస్ తదితర ఉగ్రవాద వర్గాలకు కేంద్రంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌ను నియంత్రించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. మరోవైపు భారత్‌ను మెప్పించడానికి ప్రయత్నిస్తున్నది. కశ్మీర్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్ సంస్థను ఉగ్రవాద సంస్థగా గుర్తించింది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేద్దామనే ఆకాంక్షను ట్రంప్ వ్యక్తం చేశారు. అఫ్ఘానిస్థాన్ వ్యూహంలో భారత్ కలిసి రావాలని కోరుకుంటున్నది. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌లో అనేక అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టింది. 2001 నుంచి ఇప్పటివరకు మూడు వందల కోట్ల డాలర్ల మేర ఆర్థిక సహాయం అం దించింది. రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులతో పాటు పార్లమెంటు భవనాన్ని కూడా నిర్మించి పెట్టింది. ఇకముందు కూడా పునర్నిర్మాణంలో భారత్ తోడ్పాటు ఉంటుంది. కానీ ట్రంప్ ఆశిస్తున్నది అంతకుమించిన సైనిక సహాయం. భారత్ ఇప్పటికే అఫ్ఘానిస్థాన్‌కు నాలుగు సైనిక హెలికాప్టర్లను సమకూర్చింది. భారత్ నుంచి మరింత సైనిక మద్దతు కావాలని అమెరికా సైనిక కమాండర్ జాన్ నికల్సన్ గత ఏడాది కోరారు. కానీ అఫ్ఘానిస్థాన్ యుద్ధం మొదలు పెట్టి పదహారేండ్లు అవుతున్నది. నాటో దేశాలు సైనికంగా, ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. అమెరికా, యూరప్ దేశాలలోని ప్రజలు అఫ్ఘానిస్థాన్ పోరాటం పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న ట్టు తాజా సర్వేలు సూచిస్తున్నాయి. పాకిస్థాన్ ప్రచ్ఛన్న యుద్ధకాలమంతా అమెరికా మిత్రదేశంగా ఉన్నది. భారత్ సోవియెట్ యూనియన్‌తో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నది. ఈ మైత్రి అంతర్జాతీయ రంగంలో బల ప్రదర్శనకు, దౌత్య విధానాలకే పరిమితం కాదు. అమెరికా సూచించిన ఆంతరంగిక, ఆర్థిక విధానా లు పాకిస్థాన్‌ను కల్లోల భరితం చేశాయి. భారత్ సోవియెట్ యూనియన్ వైపు మొగ్గు చూపినప్పటికీ, అలీన విధానాన్ని వదిలిపెట్టలేదు. స్వావలంబన, సంక్షేమ విధానాలను కూడా అనుసరించి అన్ని రంగాలలో అభివృద్ధి సాధించింది. నాటో కూటమి, వార్సా కూటమి పరస్పరం ఒలింపిక్ క్రీడలను కూడా బహిష్కరించుకుంది.

## చిగురుటాకులా వణుకుతున్న హూస్టన్



వాషింగ్టన్: హరికేన్ హార్వి ధాటికి అమెరికాలోని హూస్టన్ నగరం చిగురుటాకులా వణుకుతోంది. ప్రజలు ఇళ్లలోంచి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. విపరీతంగా వర్షం కురుస్తుండడంతో ప్రభుత్వం అక్కడ కరూ విధించింది. లూటీలు, దొంగతనాలు, ఇతర నేరాలను అదుపు చేయడానికి కర్ఫ్యూ విధించినట్లు హూస్టన్ నగర మేయర్ సిల్వెస్టర్ టర్నర్ పేర్కొన్నారు.

వరదలో చిక్కుకున్నవారికి సహాయం చేసేందుకు వెళ్లే బృందాలు, వ్యక్తులకు మినహాయింపు ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఇక్కడ వర్షపాతం నమోదైంది. హూస్టన్ సిటీలో పలు ప్రాంతాలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. చాలా ఇళ్లు ధ్వంసంకాగా.. 15 మంది చనిపోయారు. వేల సంఖ్యలో ప్రజలు తమ ఇళ్లను వదిలి.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎమర్జెన్సీ షెల్టర్లలో కాలం గడుపుతున్నారు.


## దినకరన్ వర్గానికి గవర్నర్ ఝలక్!



చెన్నై : తమిళనాడు అధికార పార్టీ అన్నాడీఎంకేలో చెలరేగిన సంక్షోభం ఇంకా ప్రకంపలను రేపుతూనే ఉంది. దాదాపు 20మందికిపైగా దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు పళనిస్వామి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడంతో అసెంబ్లీలో వెంటనే బలపరీక్ష నిర్వహించాలంటూ ప్రతిపక్ష నేతలు మరోసారి గవర్నర్ విద్యాసాగర్‌రావును కలిశారు. వెంటనే అసెంబ్లీని సమావేశపరిచి.. సీఎం పళనిస్వామిపై విశ్వాసపరీక్షకు అనుమతించాలని ప్రతిపక్ష సభ్యులు గవర్నర్ కోరారు. అయితే, ప్రతిపక్షాల విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చారు. సీఎం పళనిస్వామిపై ఎదురుతిరిగిన దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు ఇంకా అన్నాడీఎంకేలోనే కొనసాగుతున్నారని, కాబట్టి రెబల్స్ డిమాండ్ మేరకు తాను నడుచుకోలేనని ఆయన షాక్ ఇచ్చారు. పళనిస్వామిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను గవర్నర్ సున్నితంగా తిరస్కరించారని ప్రతిపక్ష వీసీకే పార్టీ నేత తిరుమవలవాన్ తెలిపారు.

ప్రస్తుతం దినకరన్ వర్గం ఎమ్మెల్యేలు రిసార్ట్‌లో గడుపుతూ క్యాంపు రాజకీయాలు నడుపుతున్న సంగతి తెలిసిందే. గవర్నర్ విద్యాసాగర్‌రావు అసెంబ్లీని సమావేశపరిచి.. బలపరీక్షను ఎప్పుడు నిర్వహిస్తారా అని వారు ఎదురుచూస్తున్నారు. అయితే, ఇప్పట్లో సీఎం పళనిస్వామికి వ్యతిరేకంగా బలపరీక్ష ఉండబోదనే సంకేతాలు తాజాగా గవర్నర్ ఇచ్చినట్టయిందని, ఇది దినకరన్ వర్గానికి ఎదురుదెబ్బేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## వరద కష్టాల్లోనూ.. మెలానియా సోకులు!



వాషింగ్టన్: వరద ప్రాంతాలను సందర్శించడానికి వెళ్లిన సందర్భంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సతీమణి మెలానియా ట్రంప్ మరీ సోకులకు పోవడం విమర్శలపాలైంది. ఇటీవల తీవ్ర వర్షాలు, వరదలతో ఛిన్నాభిన్నం అయిన టెక్సస్‌ను మంగళవారం ట్రంప్, ఆయన భార్య మెలానియా సందర్శించారు. ట్రంప్ హయాంలో అతిపెద్ద విలయంగా భావిస్తున్న టెక్సస్ విపత్తు నేపథ్యంలో అధ్యక్షుడు, ఆయన సతీమణి ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యంత ఫ్యాషనబుల్‌గా కనిపించడానికి ట్రంప్, మెలానియా ప్రయత్నించడం అమెరికన్లను విస్తుపోయేలా చేసింది. ముఖ్యంగా మెలానియా మరీ ఎత్తుగా ఉన్న హైహిల్స్ వేసుకోవడం అందరి దృష్టి ఆకర్షించింది. టెక్సస్ వరద కష్టాలు ముంచెత్తిన సందర్భంలోనూ ట్రంప్, మెలానియా ఇలా సోకులకు పోవడం ఏమిటని అమెరికన్ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

టైలర్డ్ కాప్రి ప్యాంట్, ఆర్మీ ఆకుపచ్చ రంగు బాంబర్ జాకెట్, ఏవియేటర్ సన్‌గ్లాసెస్, స్కై-హై హిల్స్ షస్‌ను మెలానియా ధరించగా.. ట్రంప్ హుడెడ్ రెయిన్ జాకెట్, ఖాకీ రంగు ప్యాంటు, ముదురురంగు బూట్లు వేసుకున్నారు. వీరి సోకులపై ట్విట్టర్‌లో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'మెలానియా అచ్చం వరదలను చూస్తున్న బార్బీలా ఉంది' అని రచయిత మారియా డెల్ రుసో ట్వీట్ చేయగా.. 'టెక్సస్ వాసులారా ఆందోళన చెందకండి. సాయం అందుతుంది. మెలానియా తుఫాన్ అంత ఎత్తున హైహీల్స్ వేసుకుంది' అని మరో నెటిజన్ కామెంట్ చేశారు.

## ఆపరేషన్ థియేటర్‌లో వైద్యుల నిర్వాకం

రాజస్థాన్: మనిషి ప్రాణాలు కాపాడే వైద్యుడిని దేవుడితో పోలుస్తారు. కానీ అలాంటి వైద్యులే తమ విద్యుక్త ధర్మాన్ని మరిచిపోయి.. ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లోనే గొడవపడితే.. ప్రసవం కోసం వచ్చిన నిండు గర్భిణీని ఆపరేషన్ బెడ్ మీద పడుకోబెట్టి.. తమలో తాము కుస్తీపట్లకు దిగితే.. ఈ దారుణమే రాజస్థాన్ జోధ్‌పూర్‌లో చోటుచేసుకుంది. ఓ నిండూ గర్భిణీ కడుపునొప్పితో జోధ్‌పూర్ ఉమైద్ ఆస్పత్రికి వచ్చింది. ఆమెకు శస్త్రచికిత్స నిర్వహిస్తున్న సమయంలో డెలివరీని ఆపి ఇద్దరు వైద్యులు ఏకంగా ఆపరేషన్ థియేటర్‌లోనే గొడవపడ్డారు. ఒకరినొకరు ఇష్టం వచ్చినట్టు తిట్టుకున్నారు. ఇలా వైద్యులు నిర్లక్ష్యం వహించడంతో బాధిత మహిళ ప్రసవించిన పసికందు మృతిచెందింది. దీంతో ఆస్పత్రి తీరుపై, వైద్యుల నిర్లక్ష్యంపై బాధిత మహిళ బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఘటన నేపథ్యంలో గొడవకు దిగిన ఇద్దరు వైద్యులను విధుల నుంచి తొలగించినట్టు ఉమైద్ ఆస్పత్రి సూపరింటిండెంట్ ఆల్ భట్ తెలిపారు. ఇద్దరు వైద్యులపై త్వరలోనే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. కడుపులోనొప్పితో, లో హార్ట్‌బీట్‌తో మహిళ ఆస్పత్రిలో చేరిందని, అయినా నవజాత శిశువు మృతిపై దర్యాప్తు జరుపుతామన్నారు.

## సమయం కవి

### మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయులుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

కవిత రచన :
సి . ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : భాద్రపద ; తిథి : దశమి పూర్తి మూల రా.తె. 4.53
వ.ఉ. 11.06ల 12.52 వ.రా.తె. 3.16ల 4.52

గురువారం
31-08-2017

**మేషం** : మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్య వేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.



## సంకీర్తన

## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్యేశ్వరుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహాద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు. జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలు స్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. మయూర వాహనాన్ని అధిరోహించి కేళీ విలాసాన్ని ప్రదర్శించే ముఖం, పరమేశ్వరునితో జ్ఞానచర్చలు జరిపి ముఖం, శూరుడనే రాక్షసుని వదించిన స్వరూపానికి ఉన్న ముఖం, శరణు కోరిన వారిని సంరక్షించే ముఖం, శూలాయుధ పాణియై వీరుడిగా ప్రస్ఫుటమయ్యే ముఖం, లౌకిక సంపదల్ని అందించే ముఖం ఇలా ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణామయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు. వీటిని స్కందపంచమి, కుమార షష్టి పర్వదినాలు జరుపుకుంటారు. స్కంద పంచమి, షష్టి రోజుల్లో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే సకల సంపదలు, సుఖవంతమైన జీవితం చేకూరుతుందని పురో హితులు చెబుతున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

నందిపేట్ : మహనీయులు అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో ఆయన అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ...అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రాసి హక్కులు కల్పిస్తే జగ్జీవన్‌రామ్ దానిని అమలు చేస్తూ దళితులకు ఎంతో మేలు చేశారన్నారు. వారు కలలుగన్న సమాజం కోసం పాలకులు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, గత మూడు సంవత్సరాల్లో వందల మంది దళితులపై అత్యాచారాలు, హత్యలు జరిగాయని, అయినా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. హత్యలను ప్రమాదాలుగా చిత్రీకరిస్తూ నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంత్రివర్గంలో దళితులకు చోటు కల్పించకపోవడం బాధాకరమన్నారు. తక్కువ శాతం ఉన్న ప్రజలకు అందలం ఎక్కిస్తూ 15శాతం ఉన్న దళితులను దూరంగా నెట్టివేయడం సరికాదన్నారు. ఇకనైనా పాలకులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి రాజారాంయాదవ్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగమైన మహిళల హక్కుల కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని, వారికి ఆస్తి, ఇతర హక్కులు కల్పించారన్నారు. సర్పంచి దొబ్బల రాజు, ఉప సర్పంచి వన్నెల్‌దాస్ శేఖర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రమేష్, మైలారం బాలు, సరికెల పోశెట్టి, కలిగోట్ సంతోష్, స్థానిక నాయకులు దొబ్బల సంతోష్, మహిమూద్, సాయన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలే పరిష్కారం కాదు




ఖమ్మం : మానవ జీవితం ఎంతో విలువైనదని.. ఆత్మహత్యలతో నూరేళ్ల ఆయుష్షును ముగించుకోవడం సమస్యలకు పరిష్కారం కాదని డీఎంహెచ్‌వో డాక్టర్ కొండల్‌రావు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2017 సంవత్సరంలో ఒక్క నిమిషం ఆలోచనతో జీవితాన్ని మార్చుకో అనే నినాదంతో ప్రజలను చైతన్య పరిచాలని సూచించిన నేపథ్యంలో జాతీయ ఆత్మహత్యల నివారణ సంస్థ కరపత్రాలను ముద్రించింది. జిల్లా వైద్య ఆరోగ్య సంస్థ కార్యాలయంలో సంస్థ ప్రతినిధి డాక్టర్ సతీష్‌బాబుతో కలిసి డీఎంహెచ్‌వో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజలను మేల్కొలిపేందుకు సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి రాంబాబు, మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, ఐఎంఏ కార్యదర్శి బొల్లికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జిల్లాలో తుమ్మల పర్యటన

ఖమ్మం : రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం నుంచి రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి. 30వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం గ్రామీణ మండలం నాయుడుపేట క్రాస్‌రోడ్డులో నిర్వహించే పార్టీ సమావేశంలో పాల్గొంటారు. 31వ తేదీ ఉదయం 11 గంటలకు ఇల్లెందు మండలం లచ్చగూడెంలో నిర్వహించే హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు దమ్మపేట మండలం అంకమ్మపాలెంలో నిర్వహించే నియోజకవర్గ సమావేశానికి హాజరవుతారు. అనంతరం నూతనంగా నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను ప్రారంభించనున్నట్లు క్యాంపు కార్యాలయవర్గాలు తెలిపాయి. పంచాయతీ సమరానికి సన్నద్ధం

# త్వరితగతిన పరిష్కరించాలి



గద్వాల : జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్ ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయానికి 18 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గట్టు మండల కేంద్రానికి చెందిన రీనా బేగం తన భర్త ముజాహిద్ ఏ పనీ చేయకుండా తాగి వచ్చి డబ్బులు ఇవ్వమని వేధిస్తున్నాడని, లేదంటే చంపుతానని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. మల్దకల్ మండలం మద్దెలబండతండాకు చెందిన రాములునాయక్ అదే గ్రామానికి చెందిన తన అల్లుడు, అతని తండ్రి రాత్రి ఇంటిమీదకు వచ్చి దాడి చేశారని, చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సమస్యలను పరిష్కరించాలని డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలను ఎస్పీ ఆదేశించారు. సివిల్ ఫిర్యాదులను సివిల్ కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

# ప్రభుత్వాల విధానాలతో తగ్గుతున్న సాగు

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి

పాలమూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల సాగు రోజురోజుకు తగ్గిపోతోందని, వ్యవసాయంపై రైతులు కూడా ఆసక్తి చూపని పరిస్థితి నెలకొందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నంద్యాల నర్సింహారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కళాభవన్‌లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రతినిధుల సభ రెండో రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వాలు సంస్కరణలు తేకపోవడం, మేలు రకమైన వంగడాలను, ఆధునాతన వ్యవసాయ పద్ధతులను రైతులకు కల్పించకపోవడం, పంటకు అవసరమైన సాగునీటికి అందించకపోవడం, ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో రైతులు వ్యవసాయంపై అయిష్టత చూపుతున్నారని తెలిపారు. ప్రభుత్వాలు నూతన వ్యవసాయ విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజిలయ్యగౌడ్, వెంకట్రాంరెడ్డి, నాయకులు ఏ.రాములు, ఆర్ రాంరెడ్డి, చంద్రకాంత్, రమేష్, రాము, విష్ణు, తిరుమలయ్య, పాల్గొన్నారు.

# జూరాలకు స్థిరంగా వరద ప్రవాహం

ధరూర్ : జూరాల జలాశయానికి వస్తున్న వరద నీటి ప్రవాహం స్వల్పంగా పెరిగి స్థిరంగా కొనసాగుతోంది. వరద నీటి ప్రవాహం ఉదయానికి 2,210 క్యూసెక్కుల వరకు ఉంది. జూరాల అధికారుల సమాచారం మేరకు.. జలాశయంలోకి నుంచి 2,574 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి కుడి, ఎడమ కాల్వల కింద ఆయకట్టు కోసం 2,025 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయంలో నీటి నిల్వ కూడా 5.98 టీఎంసీల నుంచి 6.034 టీఎంసీలకు పెరిగింది. అటు ఆల్మట్టి జలాశయానికి కూడా వరద నీటి రాక పెరిగింది. జలాశయంలోకి 2,0792 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. జలాశయం నుంచి 11,023 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు నారాయణ్‌పూర్ జలాశయంలోకి 9,68 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. పంట కాల్వలకు 10,217 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆల్మట్టిలో 123.67, నారాయణ్‌పూర్‌లో 33.51 టీఎంసీల నిల్వ ఉంది.

# మినీ మైదానానికి ఎకరా స్థలం అందజేత

## శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి ఉదారత

మహబూబ్‌నగర్ : జిల్లాలో క్రీడల నిర్వహణకు తనవంతు తోడ్పాటు అందించేందుకు కృషిచేస్తానని రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.

ఆయన కలెక్టర్ రొనాల్డ్ రోస్‌ను కలిసి చిన్నచింతకుంట మండలంలోని అల్లీపురం గ్రామంలో ప్రభుత్వ సహకారంతో మినీ స్టేడియం వాలీబాల్, బాస్కెట్‌బాల్ కోర్టు, ఆడిటోరియం నిర్మాణాలకుగాను సర్వే నంబరు 156, 228లో ఉన్న తన ఎకరా భూమిని ప్రభుత్వానికి ఉచితంగా అందజేసేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అల్లీపురం గ్రామంలో మినీ మైదానం ఇతర క్రీడల నిర్వహణకు అవసరమైన చేపట్టాల్సిన కార్యక్రమాలకు ప్రభుత్వం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఎకరా పొలం అందిస్తున్న అంగీకార పత్రం కలెక్టర్‌కు అందజేశారు. జేసీ శివకుమార్‌నాయుడు, నారాయణపేట ఉప కలెక్టర్ కృష్ణఆదిత్య, యువజన, క్రీడల అభివృద్ధి అధికారి సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇక వ్యవసాయ శాఖ బలోపేతం

ఎర్రుపాలెం : వ్యవసాయ శాఖ బలోపేతంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రతీ మండలంలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌లలో ఏఈవోలకు నూతనంగా కార్యాలయాలు, ప్రత్యేక గోదాములు, రైతులకు సమావేశ మందిరాల నిర్మాణాలు ఒకే భవనంలో చేపట్టనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 2500 క్లస్టర్‌లలో నూతనంగా నిర్మాణాలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ఈమేరకు అన్ని జిల్లాలో స్థల సేకరణ చేసేందుకు రెవెన్యూ శాఖ కసరత్తు చేస్తోంది. వ్యవసాయ శాఖలో ఏర్పాటు చేసిన క్లస్టర్‌ల ద్వారా 2500 ప్రాంతాల్లో ఒకేచోట నిర్మించే భవనంలో ఏఈవో కార్యాలయం, చిన్న గోదాము, సమావేశ మందిరము నిర్మించ నున్నారు. ఖమ్మం జిల్లాలో 102 క్లస్టర్‌లు ఉండ గా 78 క్లస్టర్‌లకు 78 మంది ఏఈవోలు పని చేస్తున్నారు. భద్రాద్రి జిల్లాలో 60 క్లస్టర్‌లకు 43 క్లస్టర్‌లలో 43 మంది ఏఈవోలు విధుల్లో ఉన్నారు.

మధిర నియోజకవర్గంలో ఐదు మండ లాల్లో 26 క్లస్టర్‌లలో వీటి నిర్మాణాలు జరుగనున్నాయి.

# తెలంగాణ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ

నిజామాబాద్ : నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు తెలంగాణ స్టడీ సర్కిల్‌లో బీఎస్‌ఆర్‌బీ, ఆర్‌ఆర్‌బీ, ఎస్‌ఎస్‌సీ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ సంక్షేమశాఖ అభివృద్ధి అధికారి, స్టడీ సర్కిల్ ఇన్‌ఛార్జి అధికారి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్‌లో స్టడీసర్కిల్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పూర్తిచేసిన దరఖాస్తులను వచ్చే నెల 8వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత శిక్షణ తరగతులు అక్టోబరు 3 వ తేదీ నుంచి కొనసాగుతాయని, ఆరు నెలల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు.

ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వచ్చే నెల 17న పోటీపరీక్ష నిర్వహించి 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

# బైపాస్ రహదారి కోరుతూ కేంద్రమంత్రికి వినతి

సత్తుపల్లి : ఖమ్మం- అశ్వారావుపేట జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సత్తుపల్లికి బైపాస్ రహదారి కోరుతూ స్థానిక భాజపా నాయకులు దిల్లీలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖామంత్రి బండారు దత్తాత్రేయకు వినతిపత్రం అందజేశారు. సత్తుపల్లికి చెందిన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూసంపూడి రవీంద్ర, స్థానిక పార్టీ అధ్యక్షులు భుక్యా శ్యామ్ సుందర్‌నాయక్ తదితరులు వినతిపత్రం అందజేశారు. పట్టణం నుంచి జాతీయ రహదారి విస్తరణ చేయడం వల్ల కలిగే నష్టాన్ని వివరించారు. తమ లేఖను కేంద్ర రహదారుల శాఖామంత్రి నితిన్‌గడ్కరి, జాతీయ రహదారుల విస్తరణ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని దత్తాత్రేయ తమకు హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# తగ్గని తాలిపేరు

చర్ల : చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టులో వరద ప్రవాహం అలానే కొనసాగుతోంది. ప్రాజెక్టులో 10 గేట్లు ఎత్తివుంచి 35 వేల క్యూసెక్కుల చొప్పున వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి ఏమాత్రం తగ్గని తాలిపేరు సాయంత్రానికి కాసింత తగ్గుముఖం పట్టింది. దీంతో నీటిమట్టం నిలకడగా ఉంది. జలాశయంలో 73.60 మీటర్ల స్థాయి నుంచి 72 మీటర్ల వరకు నీటిమట్టం తగ్గింది. ఎగువ ఛత్తీస్‌గఢ్‌తో పాటు తెలంగాణ సరిహద్దులో కురుస్తున్న వర్షాలకు జలాశయం ఎగువనున్న చింతవాగు, రోటెంతవాగులు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండటంతో నాలుగు గేట్లను పూర్తిస్థాయిలో(ప్రీఫ్లోలో) ఎత్తివుంచి వరద నీటిని దిగువకు పంపిస్తున్నారు. మరోపక్క దిగువ పగిడివాగులోను నీటి ప్రవాహం భారీగా పెరగడంతో తేగడ వద్ద తాలిపేరు ఉగ్రరూపం దాల్చింది.

ఇక్కడున్న లోలెవల్ వంతెన పైనుంచి వరద నీరు గోదావరిలో కలిసేందుకు ఉరకలు పెడుతోంది. ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు సిబ్బంది ద్వారా తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు.

ప్రాజెక్టు వద్ద డీజిల్ నిల్వలను సిద్ధంగా ఉంచారు. ఎగువ నుంచి వరద నీరు మరింతగా పెరిగితే మరికొన్ని గేట్లు లేపాలని అధికారులు సిబ్బందికి సూచించారు. మండలంలో విస్తారంగా వర్షం కురుస్తోంది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తాలిపేరు ప్రాజెక్టులో వరద పరిస్థితి ఈఈ ప్రసాద్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

# గోదాముల సామర్థ్యం పెంచుతాం

భువనగిరి : రాష్ట్రంలో ధాన్యం, ఇతర వ్యవసాయ దిగుబడులను దృష్టిలో పెట్టుకుని అదనంగా గోదాముల నిర్మాణానికి తమ సంస్థ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేల్ తెలిపారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. త్వరలో ఖమ్మం, నల్గొండ, పాల్వంచలో 32వేల టన్నుల సామర్థ్యంగల గోదాముల నిర్మాణం చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో గోదాముల నిర్మాణంలో అప్పటి పాలకులు వివక్ష చూపారని విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం కార్మికులు, హమాలీల కోసం రాష్ట్రంలో 87 గోదాముల్లో రూ.3.18 కోట్లతో కనీస వసతులు కల్పిస్తోందన్నారు. గత ఏడాది లక్ష మెట్రిక్ టన్నుల కందుల దిగుబడి రాగా, కర్ణాటక, మహారాష్ట్రకు ఎగుమతి చేశామని చెప్పారు ప్రస్తుతం 78వేల మెట్రిక్ టన్నుల కందులు నిల్వ ఉన్నాయన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతులు నాయక, వైస్ ఛైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగారం అంజయ్య, మొలుగు లక్ష్మయ్య, కంచెనపల్లి నర్సింహరావు, పుట్ట వీరేశ్ పాల్గొన్నారు. తొలుత ఆయన కిసాన్‌నగర్‌లోని గోదాంలో మొక్క నాటారు.

సామెల్ భువనగిరికి వచ్చిన సందర్భంగా తెరాస నాయకులు ఆయనను సన్మానించారు. స్థానిక రహదారి బంగ్లాలో నాయకులు నాగారం అంజయ్య, మొలుగు లక్ష్మయ్య సత్కరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పంతులు నాయక్, వైస్‌ఛైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గోమారి సుధాకర్‌రెడ్డి, నాయకులు నర్సిరెడ్డి, పుట్ట వీరేశ్, నాగభూషణం, నర్సింగ్‌రావు కౌన్సిలర్లు లయీక్ అహ్మద్, రాచమల్ల రమేశ్ పాల్గొన్నారు.

### ఖరీఫ్ సీజన్ పూర్తవుతున్నా

# అమలుకాని యంత్రలక్ష్మి పథకం

## పరికరాలు, యంత్రాలకు ఎదురుచూపులు



నిజామాబాద్ : యాంత్రీకరణకు 50 శాతం రాయితీ ఇవ్వాలి. అయితే లబ్ధిదారుల్లో దాదాపు అందరూ ట్రాక్టర్ల వైపే మొగ్గు చూపుతున్నారు. ఒక్కో వాహనం ధర ఒక్కో రకంగా ఉంటుంది. దీంతో గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రాయితీ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈసారి జీఎస్‌టీ ప్రభావంతో అది రూ.3.50 లక్షలకు గరిష్ఠ రాయితీగా నిర్ణయించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే దేనికి ఎంత వెచ్చించాలనేది సర్కారు ముందే నిర్ణయిస్తుంది. అలాగే ఈసారి కూడా అన్ని పరికరాల ధరలను ఖరారు చేసింది. కానీ యంత్రాలకు సంబంధించి ఎంత రాయితీ ఇవ్వాలనే దానిపై సందిగ్ధంలో పడింది. ఈసారి కూడా నిధులొచ్చి నాలుగు నెలలవుతుంది. ఇప్పటికే దరఖాస్తులు వెల్లువెత్తాయి. లబ్ధిదారుల జాబితా సిద్ధమైంది. కానీ యూనిట్లు మంజూరుకు మాత్రం మోక్షం కలగలేదు. ఖరీఫ్ సీజన్ పూర్తవుతున్నా యంత్రలక్ష్మి మాత్రం కరుణించడం లేదు.

2017-18 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర సాధారణ నిధుల(ఎన్‌ఎస్‌సీ) నుంచి జిల్లాకు రూ. 8.71 కోట్లు వచ్చాయి. వీటిని యాంత్రీకరణకు ఉపయోగించవలసి ఉంది. ఈ పాటికే 215 మంది దరఖాస్తులకు ఆమోదం తెలిపారు. సంబంధిత దస్త్రం కూడా ప్రభుత్వమోదం పొందింది. అయితే యూనిట్లు మంజూరు చేయడమే ఆలస్యం. కానీ మూడు నెలలు గడిచినప్పటికి ఇంకా యంత్ర పరికరాలు లబ్ధిదారులకు చేరలేదు. ఖరీఫ్ సీజన్ ముగిసి మరో నెల రోజుల్లో రబీ సీజన్ రానుంది. కనీసం ఆ పంట వరకైన యంత్రలక్ష్మి చేతికందించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. ఇటీవల జీఎస్‌టీ పన్నుల్లో వ్యవసాయ యాంత్రీకరణలో ప్రధానంగా వినియోగించే ట్రాక్టర్, దాని పరికరాలకు భారీగా పన్నులు పెంచారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకొచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. జీఎస్‌టీ పన్నుల భారాన్ని కేంద్రం తగ్గించే యోచనలో ఉన్నందున రాయితీ ధరల నిర్ణయం ఆలస్యమవుతుందని తెలుస్తోంది.

2016-17 సంవత్సరానికి సంబంధించిన యంత్రలక్ష్మి నిధులను చివరి ఘట్టంలో వినియోగించారు. కమిషనరేట్ నుంచి నేరుగా వచ్చిన లబ్ధిదారుల జాబితాకు అనుగుణంగానే పంపిణీ ప్రక్రియ చేపట్టారు. మార్చి నెల దాటితే నిధులు తిరిగి వెళ్తాయనే భావనతో అగమేఘాల మీద ఖర్చు చేశారు. అప్పుడు మంజూరైన యూనిట్లను మార్చి 31 రాత్రి 11.30 గంటల వరకు కూడా ప్రొసీడింగ్ పత్రాలు అందజేసినట్లు సమాచారం. మళ్లీ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే కృషి వికాస్ యోజన కింద కూడా గతేడాది పూర్తి స్థాయి నిధులను కూడా సకాలంలో ఖర్చు చేయలేకపోయారు. మళ్లీ తాజాగా ఈ నెలలోనే 16 మందికి యంత్రలక్ష్మి కింద రూ.64 లక్షల నిధులను వినియోగించారు.

అయితే లబ్ధిదారులకు మాత్రం రాయితీ గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు రావడం గమనార్హం. ఈ ఏడాది నుంచి మాత్రం రూ.50 వేల తక్కువకు రాయితీని కుదిస్తున్నట్లు తెలియవస్తోంది.

ప్రభుత్వం రైతులకు ఇచ్చే రాయితీ యాంత్రీకరణలో ఒక్కో పంట వారీగా యంత్రాల సేవా కేంద్రం (సీహెచ్‌సీ) ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఆగ్రోస్ ద్వారా వ్యవసాయ శాఖ దీనికి శ్రీకారం చుట్టనుంది. అందులో భాగంగా మొక్కజొన్న, వేరుశనగ, పత్తి, సోయాబీన్, వరి నూర్పిడి యంత్రాలను ఈ సేవా కేంద్రాలకే అప్పజెప్పాలని భావిస్తున్నారు. తాజాగా చెరుకు సాగుకు ఉపయోగించే యంత్రాలపై 75 శాతం రాయితీ ఉండేది. దానిని ఇప్పుడు 50 శాతానికి కుదించారు. దీని పంపిణీ బాధ్యతను చక్కెర శాఖ నుంచి వ్యవసాయశాఖకు మార్చారు. ఏఏ యంత్రానికి ఎంత గరిష్ఠ రాయితీ ఇవ్వాలనేది ఖరారైంది. మొక్కజొన్న యంత్రానికి రూ. 15 లక్షలు, వేరుశనగ యంత్రానికి రూ.7.50 లక్షలు, పత్తి యంత్రాలకు రూ. 5 లక్షలు, సోయాబీన్ పంట యంత్రాలకు రూ.15 లక్షలు, వరి నూర్పిడి యంత్రానికి రూ. 12.50 లక్షల వరకు రాయితీ ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది. ఒక్క యంత్రలక్ష్మి పథకంలో ఇచ్చే ట్రాక్టర్ల విషయంలోనే ఇంకా సందిగ్ధత నెలకొంది.

# చిన్నారుల్లో డిప్రెషన్




ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది.

ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాఎధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

## ముఖవర్చస్సుకు క్యారెట్



మహిళలకు అందమైన మోముంటే అందరూ చాలా బాగుందంటారు. దీనికి రకరకాల ప్రయోగాలు చేస్తుంటారు. కాని ఇంట్లో దొరికే వస్తువులతో ప్రయోగాలు చేసుకోవచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

దీనికి చేయవలసిందల్లా ఒక్కటే... బంగారం లాం టి మేనిమి ఛాయ బంగారంలా మెరవాలన్నా, కంటి ఆరోగ్యం కోసం విటమిన్ ఏ పుష్కలంగా ఉండే క్యారెట్లును వాడాలంటున్నారు. బ్యుటీషియన్స్. ముందుగా ఒక క్యారెట్‌ను తురుముకోవాలి.


అందులో ఒక చెంచా పాలను అందులో కలుపుకొని కాసింత నీటిలో ఉడకబెట్టాలి. చల్లారిన తర్వాత పాలనుకలుపుకుని ముఖానికి, శరీరానికి పట్టిం చండి.

అరగంట అయిన తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరచండి. దీంతో మీ చర్మం కాంతి వంతంగా మారడమే కాకుండా మృదువుగా తయార వుతుంది. ఏదైన వాడే ముందు వాటికి తగిన జాగ్రత్తలు పాటించడం చాలా మంచిది. ఎందుకంటే ప్రస్తుత రోజుల్లో స్కిన్ సమస్యలు దృష్టిలో ఉంచుకుని వాటిని వాడటం మరి మంచిది. అందం గురించి జాగ్రత్తలు తీసుకునే మందు ఆరోగ్యం గురించి జాగ్రత్తలు పాటించడం ఇంకా మంచిది.




# కడుపులో రాళ్లు పడితే..!

- పిత్తాశయంలో కదలికలు మందగిస్తాయి
- కడుపులో రాళ్లను తొలగించడమే పరిష్కారం
- రాళ్లు ఎక్కువగా ఉంటే జీర్ణం కాదు
- పిత్తాశయ గోడల్లో వాపు వస్తుంది




ఇటీవల కాలంలో కడుపులో రాళ్లు పడటం అన్నది కామన్‌గా మారింది. ఈ మధ్య చిన్న పిల్లల్లో కూడా ఈ సమస్యను గుర్తించటం జరుగుతోంది. తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతున్న వారిలో ఈ సమస్య కనిపిస్తోంది. జీర్ణ వ్యవస్థలోని పిత్తాశయం (గాల్ బ్లాడర్), క్లోమం (పాన్ క్రియాజ్) వంటి భాగాల్లో ఈ రాళ్లు ఏర్పడుతుంటాయి. ఈ రాళ్లతో వచ్చిన అనర్థాలు అన్నీ ఇన్నీ కావు. ఈ రాళ్లను బట్టి చికిత్స ఆధారపడి ఉంటుంది. రాళ్లను తొలగించటం అన్నది అంతిమ పరిష్కారం అని గుర్తుంచుకోవాలి.

పైత్యరసంలోని కొలిసిస్టిన్ ఎక్కువగా ఏర్పడి నప్పుడు ఇబ్బంది ఏర్పడుతుం ది. దీంతో పాటు పిత్తాశయంలో వాపు ఏర్పడే అవకాశం ఉంటుం ది. దీన్ని కొలిసిస్టిటిస్ అని వ్యవహరిస్తారు. నొప్పి తీవ్రత ద్వారా దీన్ని గుర్తించవచ్చు. కుడి వె%పు పై భాగంలో ఇది మొదలవుతుంది. తర్వాత కుడిపైపు స్కా ప్యులా ఎముక ఉండే చోటికి వ్యాపించవచు. చాలాసార్లు వేపుళ్లు, నూనె దినుసులు, జంక్ ఫుడ్ తిన్న తర్వాత తలెత్తుతుంటుంది. కొద్ది పా టి జ్వరం, డయేరియా, వాంతులు, నాసియా వంటి లక్షణాల్ని కూడా గమనించవచ్చు. కొన్ని సార్లు పిత్తాశయం గోడల్లో వాపు గమనించవచ్చు. తీవ్రమె%న కేసుల్లో నెక్రోసిస్, గోడల్లో ధ్వంసం జరగటాన్ని చూడవచ్చు. గోడలు వాపు ఏర్పడిన పరిస్థితిని సాధారణ కొలిసిస్టిటిస్‌గా వ్యవహరిస్తారు. తర్వాత కాలంలో పిత్తాశయం లో కదలికలు బాగా మందగిస్తాయి. వ్యాధి ముదిరిన దశను తీవ్రతర కొలిసిస్టిటిస్‌గా చెబుతారు.

ఇక క్లోమం విషయానికి వస్తే .. క్లోమంలో స్రవించే ఎంజైమ్‌లు పేగుల్లోకి వచ్చి అక్కడ ఆహారాన్ని జీర్ణం చేయాల్సి ఉంటుంది. కొన్ని సార్లు ఈ ఎంజె%మ్‌లు క్లోమంలోనే ఉండి పోయి అక్కడ పనిచేయటం మొదలు పెడతాయి. ముఖ్యంగా ట్రిప్సిన్ ఇటువంటి పనులకు పాల్పడుతుంది. దీంతో క్లోమం లోపలి గోడలు పాడె% పోతాయి. క్రమంగా మొత్తం క్లోమం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. దీన్నే పాన్‌క్రియాటిస్‌గా వ్యవహరిస్తారు. ఇక, రాళ్ల సమస్య పెద్దదిగా అయినప్పుడు ఇతర జీర్ణ భాగాలకు ఇబ్బది తలెత్తవచ్చు. కొన్ని సార్లు క్లోమంలో కాల్సియం డిపాజిట్లు ఎక్కువగా పేరుకొని పోతే రాళ్లుగా మారతాయి. ఇవి జీర్ణ రసాల్ని అంటే ఎంజైమ్‌ల స్రావాన్ని అడ్డుకొనుట ద్వారా సమస్యల్ని తెచ్చి పెడతాయి. తీవ్రమైన నొప్పితో పేషంట్లు బాధ పడతారు.


పిత్తాశయంలో రాళ్లను గుర్తించాక అది ప్రాథమిక దశలో ఉందా, లేక వ్యాధి తీవ్రం అవుతోందా అన్నది తేల్చుకొంటారు. చాలా ప్రాథమిక దశ అయినప్పుడు మందులతో వాటిని కరిగించేందుకు యత్నిస్తారు. లేని పక్షంలో కొలిసిస్టెక్టమీ అనే ఆపరేషను అవసరం అవుతుంది. పూర్వం కడుపుని కోసి ఈ ఆపరేషను చేయాల్సి వచ్చేది. ఇప్పుడు లాపరోస్కోపీ విధానంలో ఇది చాలా సురక్షితంగా, తేలికగా మారింది. చాలా సార్లు పిత్తాశయాన్ని తొలగించటమే అంతిమ పరిష్కారం అవుతుంది. క్లోమంలో రాళ్లను కరిగించటానికి లిథో ట్రి ప్సీ టెక్నిక్‌లను ఉపయోగిస్తారు. ఆధునిక టెక్నాలజీ సాయంతో దీన్ని సురక్షితంగా తేలిగ్గా పూర్తి చేయవచ్చని గుర్తుంచుకోవాలి. ఇది ఆధునిక టెక్నాలజీ తో కూడిన ఆపరేషన కాబట్టి నిపుణులె%న సర్జన్‌లతో చేయించుకోవటం మేలు.

మానవ శరీరంలో అతి చిన్న భాగాల్లో ఒకటిగా పిత్తాశయంను చెప్పుకోవచ్చు. కడుపులో కుడి వైపున పై భాగంలో ఇది అమరి ఉంటుంది. కాలేయానికి కింది భాగంలో ఉండే సంచీ వంటి భాగం ఇది. ఒక రకంగా చెప్పాలంటే కాలేయానికి అనుసంధానంగా వ్యవహరించే భాగం అనుకోవచ్చు. కాలేయం నుంచి స్రవించే పైత్య రసం తాత్కాలికంగా నిల్వ ఉండే సంచీ వంటి భాగమే పిత్తాశయం. పైత్య రసంలో వాస్తవానికి ఎటువంటి ఎంజైములు ఉండవు. కానీ, జీర్ణక్రియకు సహకరించే కొలెస్టిరాల్, బైలి రుబిన్ అనే పదార్థాలు ఇందులో ఉంటాయి. పైత్య రసం పిత్తాశయంలో ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడు కొలిస్టిరాల్‌కానీ, బైలిరుబిన్ కానీ ఎక్కువగా పేరుకొని పోతుంది. అటువంటప్పుడు ఈ పదార్థాలు ఘన రూపంలోకి మారి రాళ్లుగా పరిణామం చెందుతాయి. కొలిస్టిరాల్ కానీ రాళ్లుగా మారితే కొలిస్టిరాల్ రాళ్లు అనీ, బైలిరుబిన్ ఘన పదార్థంగా మారితే పిగ్మెంట్‌రాళ్లు అని వ్యవహరిస్తారు. పైత రసం లో ఇతర పదార్థాల శాతం పెరిగిపోయినా ఇది తలెత్తవచ్చు. కాలేయ వ్యాధులు, రక్త ప్రస రణ వ్యాధులు తలెత్తినప్పుడు కూడా రాళ్లు వస్తుంటాయి. రాళ్లతో నేరుగా వచ్చే ప్రమాదం కంటే ఇతర సమస్యలతో ఇబ్బందులు ఉంటాయి.

# గోళ్ళ ఆరోగ్యమే ... వేళ్ళ అందం

శుభ్రత అనగానే ముందు గుర్తురావాల్సింది చెతులకున్న గోళ్లు. ఎందుకంటే, మనం ఏం తిన్నా ముందు నోట్లోకి వెళ్లాడానికి అస్కారం ఉంది. కాబాట్టి అలాంటి గోళ్లనే మనం నిర్లక్ష్యం చేస్తే, అది అనారోగ్యమని తెలిసినా సరే! ఎప్పటికప్పుడు అనుకుంటూనే మరేం ఫర్వాలేదని బద్ధకించేయడమూ మనకున్న నిత్యమైన అలవాటు. గోళ్ల విషయం లోనే! పైగా గోళ్లను చూసి ఆరోగ్యం ఎలా ఉందో చెప్పేస్తారు వైద్యులు. మరి నఖాల గురించి కొన్ని విషయాలు తెలుసుకుంటే ఆపై జాగ్రత్తలు తీసుకోవడం ఎంత అవసరమో తెలిసిపోతుందిగా!కొందరు రికార్డుల కోసం గోళ్లను పెంచుతుంటారు.అలాంటి వారికి ఇవి చాలా ఉపయోగకరం గోళ్లను పెంచుతారు కాని వారు శుభ్రం పాటించరు అలాంటి వారు క్రింది విధానాలను తెలుసుకోవచ్చు.గోళ్లు కొరుక్కోవడం అనే అలవాటు ఉంటే తక్షణం మానుకోవడం బెటర్!

గోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ఎన్నో రకాల సూక్ష్మక్రిములు, మట్టి నోట్లోకి వెళ్లేది గోళ్ల ద్వారానే! స్నానం తరువాత కత్తిరించుకుంటే గోళ్లు మెత్తగా ఉండి కత్తిరించడం సులువవుతుంది. లేకుంటే పెళుసుగా ఉండి విరిగిపోతాయి. నెయిల్ పాలిష్ వేసుకోవడం ఓకే! కానీ, అదేపనిగా గోళ్లరంగు మంచిది కాదు. ఎందుకంటే రసాయనాలు నిండిన గోళ్లరంగు నోట్లోకి వెళితే అనేక అనర్థాలకు దారితీస్తుంది. గోళ్లు పగుళ్లు తీసినట్లున్నా, కాంతిహీనంగా ఉన్నాయంటే మన శరీరంలో విటమిన్ ఎ, కేల్షియమ్ లోపించాయని అర్థం. అందుకే విటమిన్ ఎ ఉన్న కేరెట్లు, పళు్ల, ఆకుకూరలు, కేల్షియమ్ మెండుగా ఉన్న పాలు, బాదాములు అధికంగా తీసుకోవాలి. అప్పుడే గోళ్లు గులాబీ రంగులో చూడముచ్చటగా మారేది! కాలకృత్యాలు తీర్చుకున్నాక ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా చేతులు కడుక్కోవాలి. డబ్బాల మూతలు తీయడానికి గోళ్లను ఉపయోగిస్తున్నారంటే చేతులారా వాటిని పాడుచేస్తున్నట్లే! ఈ



**అలవాటుకు స్వస్తి పలికితే నయం!**

ముఖ్యంగ రాత్రి నిద్రపోయే ముందు చేతులు శుభ్రంగా కడుక్కుని, తుడుచుకున్నాక మాయిశ్చరైజర్ అప్లై చేస్తే చేతులు, గోళ్లు మృదువుగా ఉంటాయి.

సబ్బుల వాడకం సమయంలో జాగ్రత్త పాటించాలి.

శరీరానికే కాదు, నీరు గోళ్లకూ అవసరమే! కాబట్టి, మంచినీళ్లు ఎక్కువగా తాగండి!అహారం తీసుకొనే సమయంలో వాటిని చాలా శుభ్రం చేసుకోవాలి.

నాణ్యమైన నెయిల్‌పాలిష్ వాడితే మంచిది.

నెయిల్ పాలిష్ తీయాలంటే బ్లేడుతో గీకడం కాకుండా నెయిల్ పాలిష్ రిమూవర్ ఉపయోగించాలి.

గోళ్లను పెంచే క్రమంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

తాజా పోషకాహారం తీసుకుంటే గోళ్లూ ఆరోగ్యంగా ఉంటాయి.

12 విటమిన్ లోపిస్తే గోళ్లు పొడిబారి, నల్లగా మారతాయి. గుడ్లు, పాలు, మాంసం... వంటివాటిలో 12 సమృద్ధిగా వుంటుంది.ఈ జాగ్రత్తలు చాలు! గులాబీ వర్ణంలో మెరిసే సౌందర్యం మీ సొంతమవడానికి! చూపరులను ఇట్టే ఆకట్టుకోవడానికి!

## మాతృత్వపు మధురిమ ఆస్వాదించండి



గర్భధారణ సమయంలో శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకోవడం చాలా సర్వసాధరణం. ఈ మార్పులు ప్రతి మహిళ శరీరంలోనూ ఏర్పడుతాయి. గర్భధారణ సమయంలో మహిళలకు సాధారణ జీవితాన్ని గడపాలని సూచిస్తుంటారు. అయితే గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపాలు కొన్ని ఉన్నాయి. కాబట్టి గర్భధారణ సమయంలో ఎల్లప్పుడూ సురక్షితంగా ఉండటం ఉత్తమైన మార్గం. దాని తర్వాత అన్నీ. ఎందుకంటే గర్భధారణ అనేది 9నెలలు మాత్రమే కాబట్టి ఆ 9నెలలు మహిళలకు చాలా విలువె%న సమయంగా భావించాలి. గర్భధారణ సమయంలో ఎటువంటి కార్యకలాపాలు ప్రమాదకరమె%నవో మీకు తెలిసుండకపోవచ్చు. కానీ మనకు తెలసిన కొన్ని కార్యకలాపాలు మాత్రం న్యూట్రీషియన్ ఫుడ్ అధికంగా తీసుకోవాలి. దూరప్రయాణాలు చేయకూ డదు. దగ్గర ప్రయాణలైనా తగు జాగ్రత్తలు తీసుకోవాలి మరియు అధిక బరువులు మోయకూడదు మొదలగునవి. కాబట్టీ మీ గర్భధారణ సమయంలో సురక్షితంగా ఉండటానికి చాలా చాలా లౌకిక విషయాలను తెలుసుకోవల్సిన అవసరం ఉంది. ఉదా: మీకు రాక్ బ్యాండ్ యొక్క సంగీతానికి హాజరు కావడం అనేది గర్భధారణ సమయంలో ప్రమాదకర కార్యకలాపంగా చెప్పవచ్చు. గర్భధారణ సమయంలో అధికంగా వ్యాయామం చేయడంతో హార్ట్ బీట్ పెరుగుతుంది మరియు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా పెంచుతుంది. గర్భధారణ సమయంలో ఉదర భాగంలో వ్యాక్సింగ్ చేయించుకోవడం కూడా మంచిది కాదు. ఇటువంటి కొన్ని చిన్న విషయాలు మీ గర్భధారణ సమయంలో సురక్షితమా కాదా అని గుర్తించేందుకు మరికొన్ని మీకోసం బోల్డ్ స్కై అందిస్తుంది. ఈ రిస్కీ యాక్టివిటీస్ కు గర్భాధారణ సమయంలో దూరంగా ఉండీ ఆరోగ్యాన్ని సురక్షితం చేసుకోండి... ఫర్నీచర్‌ను మార్చకూడదు సాధారణంగా ఇంట్లో వస్తువులు ఫర్నీచర్‌ను ఇక్కడి అక్కడ.. అక్కడవి ఇక్కడ మార్చుతుంటారు. అయితే మీ గర్భధారణ మొదటి సెమిస్టర్ (మొదటి మూడు నెలల్లో) ఇటువంటి రీస్కీ యాక్టివిటీస్ ను నివారించడం చాలా క్షేమం. ఇది మీ మీద ఒత్తిడిని పెంచుతుంది.

**పిల్లలను మోయడం** మీ రెండవ ప్రెగ్నెన్సీ కంటే ముందు మీకు పిల్లలను చూసుకోవల్సిన బాధ్యత ఉంటుంది కాబట్టి, వారు 5కేజీల బరువు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు అతనిని/ఆమెను ఎత్తుకోవడం నివారించడం. లేదంటే మీ వెన్నుకు ఒత్తిడి కలిగించవచ్చు. స్కేటింగ్ వ్యాయామంలో చాలా మంది రోలర్ స్కేటింగ్‌ను ఉపయోగిస్తారు. అయితే మహిళలు గర్భధరించినప్పుడు, ఈ రోలర్ స్కేటింగ్ వ్యాయామాన్ని మానుకోండి. రోలర్ స్కేటింగ్ చేయడానికి మంచి బ్యాలెన్సింగ్ ఉండాలి.స్టీమ్ బాత్‌గర్భధారణ సమయంలో స్టీమ్ బాత్ చేయడం అనేది చెడు ఆలోచన. ఎప్పుడైతే మీ శరీరం వేడి పొందుతుందో, అప్పుడు మీ చర్మని బ్లెడ్ సెల్స్ రీడైరెక్ట్ గావింపబడి మీ చర్మాన్ని చల్లబరుస్తుంది.

## నీళ్లు సరిగ్గా తాగడం లేదని తెలిపే డేంజర్ సంకేతాలివే..

*నీళ్లు తాగుతున్నారా ? అంటే బాగా తాగున్నాను అన్న సమాధానమే చాలా మంది చెబుతారు. కానీ.. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక బాటిల్ లేదా ఒక లీటర్ కూడా నీళ్లు తాగి ఉండరు. ఇది ఒకరు, ఇద్దరి సమస్య కాదు. చాలా మంది నీళ్లు తాగాలంటే చాలా బద్ధకంగా ఫీలవుతారు. అలాగే నీళ్ల తాగడం అంటే.. ఏదో మెడిసిన్ తాగినట్టు ఫీలవుతుంటారు. కానీ.. నీళ్లు తాగడం చాలా అవసరం. ఎందుకంటే.. మనుషుల శరీరం మూడోవంతు నీటితోనే నిర్మాణమై ఉంటుంది. కాబట్టి నీళ్లు సరిగా అందకపోతే.. శరీరంలో అనేక సమస్యలు ఎదురవుతాయి. 10 రోజుల్లో ఎఫెక్టివ్ గా బరువు తగ్గించే వాటర్ డైట్ శరీరంలోని ప్రతి భాగం, ప్రతి చిన్న అవయవం, టిష్యూ, కణం అన్నీ కూడా నీటిపై ఆధారపడి ఉంటాయి. శరీరానికి సరిపడా నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఫ్లూయిడ్స్ స్థాయి బ్యాలెన్స్ గా ఉంటుంది.*

*బాడీ టెంపరేచర్ రెగ్యులేట్ అవుతుంది. మలినాలు బయటకు వెళ్లడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అంతే చర్మం ప్రకాశవంతంగా కనిపించడానికి కూడా నీళ్లు తాగడం తప్పనిసరి. రైస్ వాట్‌తో మైండ్ బ్లోయింగ్ బెన్ఫిట్స్ అయితే శరీరానికి కావాల్సిన స్థాయిలో నీళ్లు అందకపోతే.. శరీరంలో అనేక మార్పులు కనిపిస్తాయి.*

# చిత్రభాను

# లక్ష్మీరాయ్.. అంత హాట్‌గానా..!



దాదాపు పద్నాలుగు సంవ త్సరాల కిందట వచ్చిన 'జూలీ' సినిమా అప్పట్లో ఒక సంచలనం. కథాపరంగా ఆకట్టుకున్న ఆ సినిమా అంతకు మించి.. నేహాదూపియా గ్లామర్ షో తో సంచలనంగా నిలిచింది. నేహ స్కిన్ షో విషయంలో రెచ్చిపోయింది. అంతకు ముందు కొన్ని సినిమాలు చేసినా.. 'జూలీ' సినిమా నేహాదూపియాను బాలీవుడ్ లో సెటిలయిపోయేలా చేసింది. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు వస్తున్న 'జూలీ-2' కూడా అదే రీతిన ఆసక్తిని రేకెత్తిస్తోంది. జూలీని రూపొందించిందిన దీపక్ శివదాసానీ సీక్వెల్ పార్టుతో వచ్చాడు. వచ్చే నెల నాలుగో తేదీన ఈ సినిమా విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా టీజర్ విడుదల అయ్యింది. ఈ సారి టైటిల్ రోల్‌లో దక్షిణాదిన ప్రముఖ తార అయిన రాయ్ లక్ష్మి నటిస్తోంది. లక్ష్మి ఈ సినిమాలో జూలీగా నేహాను మరిపించబోతోందని స్పష్టం అవుతోంది టీజర్ తో. నేహాను హాట్ హాట్ ప్రజెంట్ చేసిన దర్శకుడు రాయ్ లక్ష్మిని కూడా అదే రీతిన చూపనున్నాడని టీజర్ తో అర్థం అవుతోంది. విడుదల అయిన 24 గంటల్లోనే యూట్యూబ్ లో కొన్ని లక్షల మంది ఈ సినిమా టీజర్ ను వీక్షించారు. మరి దాదాపు దశాబ్దం పై నుంచినే సరైన హిట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్న రాయ్ లక్ష్మి రాతను జూలీ-2 మార్చేయబోతోందేమో చూడాలి.

## బాహుబలితో పోటీ పడటంలేదు

### తానాజీ చిత్రంపై అజయ్ దేవగణ్




బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం తానాజీ: ది అన్‌సంగ్ వారియర్. ఛత్రపతి శివాజీ సైన్యంలో సేనాధిపతిగా వ్యవహరించిన సుబేదార్ తానాజీ మలుసరే జీవితాధారంగా ఈ చరిత్రాత్మక చిత్రాన్ని తెరకెక్కించనున్నారు.

అయితే ఈ సినిమాని బాహుబలి కన్నా గొప్ప స్థాయిలో తెరకెక్కించాలని అనుకుంటున్నాం కానీ బాహుబలికి పోటీగా కాదని అంటున్నారు అజయ్. ఈ సినిమాకి సంబంధించిన విషయాలను అజయ్ ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు.

నేను బాహుబలి సినిమాతో పోటీ పడటంలేదు. ప్రేక్షకులకు మంచి సినిమాలు ఇవ్వాల్సిన బాధ్యత మాపై ఉంది. మనం తీసే సినిమాల్లో భావోద్వేగాలు, నాటకీయత, థ్రిల్స్ ఎక్కువగా ఉండాలి. లేకపోతే మన సినిమాలను హాలీవుడ్ చిత్రాలు భర్తీ చేస్తాయి. అని చెప్పుకొచ్చారు.

అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన బాద్‌షాహో చిత్రం సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## హీరో భార్యా అరెస్ట్?



మలయాళ నటి ని కిడ్నాప్ చేసి, ఆమెను వేధించిన వ్యవహారంలో సూత్రధారిగా ఇప్పటికే అరెస్టయ్యాడు స్టార్ హీరో దిలీప్.

అయితే ఇప్పుడు అతడి భార్య కావ్య మాధవన్ కు కూడా ఇబ్బందులు తప్పేలా లేవు. ఇప్పటికే ఈ వ్యవహారంలో ఆమెను పలుసార్లు ప్రశ్నించారు విచారణ అధికారులు. అయితే తాజాగా ఆమెను పోలీసులు అరెస్టు చేయవచ్చనే మాట వినిపిస్తోంది. ఈ కేసులో దాడిలో పాల్గొన వ్యక్తిగా పోలీసులు నిర్ధారించిన పల్సర్ సునీ ఇచ్చిన సమాచారం మేరకు కావ్యమాధవన్ ను అరెస్టు చేయవచ్చని తెలుస్తోంది. నటిపై దాడి చేసినందుకు గానూ కావ్యనే తమకు డబ్బులు ఇచ్చిందని సునీ చెప్పినట్టుగా తెలుస్తోంది. దాడి చేయాలని సూచించింది, ఎలా దాడి చేయాలని వివరించింది దిలీప్ అయినప్పటికీ.. ఆర్థిక వ్యవహారాల్లో కావ్య ప్రమేయం ఉన్నట్టుగా వార్తలు వస్తున్నాయి. అలాగే దాడి సమయంలో తీసిన ఫొటోలను పల్సర్ సునీ తదితరులు కావ్యకే అందించినట్టుగా కూడా వార్తలు వచ్చాయి. వాటిని ఆమె తన కంప్యూటర్లో సేవ్ చేసిందనే మాట వినిపించింది. ఈ నేపథ్యంలో.. కావ్యను విచారణాధికారులు ప్రశ్నించారు.

మరింత సమగ్ర విచారణ కోసం.. ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకోవచ్చని సమాచారం. మరి అదే జరిగితే.. ఈ కేసు మరింత సంచలనంగా మారే అవకాశం ఉంది. దిలీప్ రెండో భార్య కావ్యమాధవన్. దిలీప్ ముందుగా మంజూవారియర్ ను పెళ్లి చేసుకున్నాడు. అయితే కావ్యతో సంబంధం నెరిపాడనే ప్రచారం ఉంది. ఆ సమాచారాన్ని మంజూకు తెలియజేసినందుకే.. నటిపై అతడు దాడి చేయించాడని అంటారు.

## అదే నా సక్సెస్ సీక్రెట్...

చిత్రపరిశ్రమలో అడుగుపెట్టి ఏడేళ్లయినా సక్సెస్‌ను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో తనకు తెలియదని చెబుతున్నది రకుల్‌ప్రీత్‌సింగ్. ఓ సినిమా కోసం పడ్డ కష్టానికి గుర్తింపు లభిస్తే అదే తన ద ృష్టిలో అతిపెద్ద విజయంగా భావిస్తానని అంటున్నది. గత మూడేళ్లుగా తెలుగులో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ సొగసరిని లక్కీస్టార్‌గా చిత్ర వర్గాలు అభివరి?స్తున్నాయి. గోల్డన్ గర్ల్, లక్కీస్టార్ అనే బిరుదులు తాత్కాలికమని, చిరకాలం చిత్రసీమలో మనుగడ సాగించడానికి అవేవీ తోడ్పడవని రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్కొంది. ప్రతిభకు తోడు కష్టపడేతత్వమే తనకు విజయాల్ని తెచ్చిపెట్టిందని అంటోంది. విజయం వరించిన తర్వాత దానిని నిలుపుకోవడానికి వేసే ప్రతి అడుగులో జాగ్రత్త పడాలని, కథలో ఎంపికలో మూస ధోరణిలో కాకుండా భిన్నంగా ఆలోచించడమే తన సక్సెస్ సీక్రెట్ అని తెలిపింది. భవిష్యత్తులో చిత్రనిర్మాణ రంగంలో అడుగుపెట్టే ఆలోచన ఉందని అంటున్నది. రకుల్‌ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ మధ్య తరగతి కుటుంబం నుంచి చిత్రసీమలో అడుగుపెట్టడంతో డబ్బు విలువ నాకు తెలుసు. అందుకే డబ్బుతో ముడిపడిన విషయాల్లో తొందరపాటు నిర?యాలు పనికిరావు. చిత్ర నిర్మాణంపై ఆసక్తి ఉంది. కానీ కథానాయికగా ప్రస్తుతం మంచి అవకాశాలు వస్తున్నాయి. కెరీర్ ద ృష్టిలో పెట్టుకొని కొన్నాళ్లు ఆ ఆలోచనను వాయిదా వేశాను అని తెలిపింది.





## కమల్‌హాసన్ సీరియస్‌గా...

గూండా చట్టం కింద శిక్షించబడాల్సిన వారెందరో వారి అక్రమా లను, అవినీతిని ప్రజలపై మోపుతున్నారని నటుడు కమలహాసన్ వ్యాఖ్యా నించారు. ఈయన ఇటీవల రాజకీయ నాయకుల అవినీతిపై ధ్వజమెత్తుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రమంత్రుల అవినీతిపై ఆధారాలను సేకరించాల్సిందిగా తన అభిమానులకు పిలుపునిచ్చారు కూడా. ఇటీవల నీట్ వ్యవహారం గురించి కమల్ గొంతెత్తారు. దీంతో రాష్ట్రమంత్రులు కమలహాసన్‌పై ఎదరు దాడికి దిగుతున్న వైనం చూస్తున్నాం. కాగా కమలహాసన్ బుల్లితెరపై బిగ్‌బాస్ పేరుతో రియాలిటీ గేమ్ షోకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జూలి చిన్న తప్పు చేసినందుకు ఆమెపై కోపం వ్యక్తం చేస్తున్నారని, ఈ చిన్న అమ్మాయిపై అంతగా కోపం పనికిరాదని అన్నారు. అలాగైతే రాజకీయ నాయకులను ఎందుకు వదిలేస్తున్నారు? వాళ్లంతా గూండా చట్టం క్రింద జైలు శిక్ష అనుభవించాల్సిన వారని, బయట స్వేచ్ఛగా తిరుగుతూ, తమ అవినీతి, అక్రమాలను ప్రజలపై రుద్దుతున్నారని వ్యాఖ్యానించారు. కాబట్టి మీ కోపాన్ని ఇలా వృథా చేయరాదని, దాని అవసరం భవిష్యత్తులో చాలా ఉంటుందని పేర్కొన్నారు. మీరంతా న్యాయం కోసం మాట్లాడే తీరాలని కమల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందువల్ల కోపాన్ని కాస్త తగ్గించుకోవాలని అన్నారు. మీ శక్తి తనకు మండే వస్తువు అవుతుందని పరోక్షంగా తన రాజకీయ పోరాటానికి దోహదపడుతుందని అన్నారు. కాగా ఇప్పటి వరకూ ట్విట్టర్ ద్వారానే రాజకీయాలపై తన భావాలను వెల్లడించిన కమలహాసన్ ఇప్పుడు టీవీ కార్యక్రమం ద్వారా బహిరంగంగానే రాజకీయ వాదులపై విమర్శలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

## థాంక్స్ డియర్ కోడలా...

ఈ ఏడాది అక్కినేని ఇంట కోడలిగా అడుగుపెట్టబోతున్నది సమంత. అక్టోబర్ 6న నాగచైతన్య, సమంతల వివాహం గోవాలో హిందు, క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతుల్లో జరగనున్నది. ప్రస్తుతం పెళ్లి ఏర్పాట్లలో ఈ జంట బిజీగా ఉన్నారు. తాజాగా మంగళవారం తన మావయ్య నాగార్జున పుట్టిన రోజు సందఠరేగా ఆయనకు తనదైన శైలిలో శు భాకాంక్షలు చెప్పింది సమంత. ఈ మామాకోడళ్ల సంభాషణ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. నాగార్జున ప్రధాన పాత్రలో ఓంకార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రాజుగారి గది-2. ఈ చిత్రంలో సమంత ఓ కీలక పాత్రను పోషిస్తున్నది. నాగార్జున పుట్టిన రోజును పురస్కరించుకొని మంగళవారం ఈ చిత్ర ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను సమంత స్వయంగా విడుదల చేసింది. అంతేకాకుండా కాబోయే మామకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. మామయ్య ఎప్పటికి కింగ్. తనను తాను ఎలా పరిపాలించుకోవాలో ఆయనకు బాగా తెలుసు. సంవత్సరాలు గడుస్తున్నా కొద్ది మా మామ మరింత గొప్పగా కనిపిస్తున్నారు. హ్యాపీబర్త్‌డే మామయ్య అంటూ ట్వీట్ చేసింది సమంత. ఆమె ట్వీట్‌కు నాగార్జున స్పందించారు. థాంక్స్ డియర్ కోడలా. యూ ఆర్ ద బెస్ట్ అంటూ రీ ట్వీట్ చేశారు. ఈ మామ కోడళ్ల మధ్య సాగిన సంభాషణ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నది.



## పాల విక్రేతల సమస్యలు పరిష్కరించాలని వినతి



హైదరాబాద్: పాల విక్రయదారుల సమస్యలు పరిష్కరించాలని ట్విన్ సిటీస్ మిల్క్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు హనుమంతరెడ్డి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతి పత్రం ఇచ్చారు. జంట నగరాల్లో విజయా పాల విక్రేతలు 4వేల మంది ఉన్నారని, 60 ఏళ్లుగా ప్రైవేటు యాజమాన్యాలతో పోలిస్తే తక్కువ కమీషన్‌తో పని చేస్తున్నారన్నారు. అలాంటిది డెయిరీ యాజమాన్యం వెండర్స్ లేకుండా పంపిణీదారుల ద్వారా సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. దీంతో సంస్థ కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

## నగర రోడ్ల దుస్థితిపై యువజన కాంగ్రెస్ ధర్నా




హైదరాబాద్: నగరంలో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వాటికి మరమ్మతు చేయడంలో బల్దియా నిర్లక్ష్యం చేస్తోందని యువజన కాంగ్రెస్ విమర్శించింది. రోడ్ల పరిస్థితిపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ, మూడేళ్లుగా నగరంలోని రోడ్లు దారుణంగా తయారయ్యాయని, వాటికి మరమ్మతు చేయించమని అధికారుల దృష్టికి తెచ్చినా, స్పందించలేదని విమర్శించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత ఉండడం లేదని తెలిపారు.

### టెస్టు క్రికెట్‌లో

# బంగ్లా సంచలన విజయం



ఢాకా: టెస్టు క్రికెట్‌లో పసికూన బంగ్లాదేశ్ జట్టు సంచలన విజయం నమోదు చేసింది. అది కూడా ఆషామాషీ జట్టుపై కాదు ప్రత్యర్థులను బెంబేలెత్తించే కంగారూలపై. ఆస్ట్రేలియాపై టెస్టుల్లో బంగ్లాదేశ్‌కి ఇదే తొలి విజయం కావడం విశేషం.

మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా బంగ్లాదేశ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి టెస్టు ఈ నెల 27న ప్రారంభమైంది. టాస్ గెలిచిన బంగ్లా జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 260 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు షకీబ్ ఆల్ హాసన్ ధాటికి 217 పరుగులకే కుప్పకూలింది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌కి 43 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బంగ్లాను నాథన్ లియాన్ తన బౌలింగ్‌తో కట్టడి చేశాడు. అతని ధాటికి బంగ్లాదేశ్ 221 పరుగులు మాత్రమే చేయగలిగింది. 265 పరుగుల విజయ లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆసీస్ 244 పరుగులకే చేతులెత్తేసింది. దీంతో బంగ్లాదేశ్.. ఆస్ట్రేలియా జట్టుపై 20 తేడాతో విజయం దక్కించుకుంది.

**షకీబ్ ఆల్ హాసన్ ఆల్‌రౌండ్ ప్రదర్శన**

బంగ్లాదేశ్ ఆల్‌రౌండర్ షకీబ్ ఆల్ హాసన్ బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఈ టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు తీసిన హాసన్ తొలి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు చేశాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన హాసన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. హాసన్ తన టెస్టు కెరీర్‌లో ఒకే మ్యాచ్‌లో 10 వికెట్లు తీయడం ఇది రెండోసారి. ఆస్ట్రేలియాతో 2003 నుంచి ఆడిన 4 టెస్టుల్లో బంగ్లాదేశ్‌కి ఇదే తొలి విజయం. 2004-05మధ్య జింబాబ్వేతో జరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లాదేశ్ తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. ఇప్పటి వరకు 101 టెస్టులాడిన బంగ్లా జట్టుకి ఇది 10వ విజయం. 2017లో ఇప్పటి వరకు 6 టెస్టులు ఆడిన బంగ్లా రెండింట్లో విజయం సాధించింది. ఆసీస్‌పై విజయానికి ముందు బంగ్లా శ్రీలంకపై విజయం సాధించింది.

### డేరాబాబా భూముల్ని

## స్వాధీనం చేసుకోవాలి

### బాబా ఫ్లెక్సీలు, సీడీలు దహనం



నల్గొండ: నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులోని డేరా సచ్చా సౌధా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలో గల డేరా ఆశ్రమం వద్ద జెండాలు పాతి నినాదాలు చేశారు. వివాదాస్పద బాబా ఫ్లెక్సీలు, సీడీలు దహనం చేశారు. డేరా భూములను స్వాధీనం చేసుకుని.. అక్రమంగా ఆశ్రయం నిర్మించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### ఇక పెద్దకార్లపై సెస్

## 25శాతం!

దిల్లీ : మధ్య తరహా, పెద్ద కార్లు, ఎస్‌యూవీలపై సెస్‌ను పెంచేందుకు కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్డినెన్స్ జారీ చేసింది. దీని ప్రకారం ఈ కార్లపై ప్రస్తుతం ఉన్న 15శాతం సెస్‌ను 25శాతానికి పెంచింది. కాగా.. ఈ సెస్ పెంపు లగ్జరీ కార్లకు కూడా వర్తించనుంది. త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఆ ఆర్డినెన్స్‌ను ఆమోదించి రాష్ట్రపతికి పంపించనున్నారు. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత సీబీఈసీ(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్) పెంచిన సెస్‌లతో నోటిఫికేషన్ జారీ చేయనుంది.

ఆగస్టు 5న జరిగిన జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశంలో ఈ కార్ల సెస్‌లను పెంచాలని మండలి నిర్ణయం తీసుకుంది. అయితే సెస్‌ను పెంచాలంటే జీఎస్‌టీ చట్టంలో మార్పులు తీసుకురావాల్సి ఉంటుంది. కాగా.. పలు రకాల పన్నులను జీఎస్‌టీ కిందకు తేవడంతో జులై 1వ తేదీ నుంచి చాలా ఎస్‌యూవీల ధరలు రూ. 1.1లక్షల నుంచి రూ. 3లక్షల వరకు తగ్గాయి. లగ్జరీ కార్ల ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. అయితే తాజా ఆర్డినెన్స్‌తో ఈ కార్ల ధరలు మళ్లీ మోతమోగనున్నాయి.

## సామాజిక సేవా దృక్పథంతో మంచి గుర్తింపు

హైదరాబాద్: సామాజిక సేవా దృక్పథంతో పని చేసేవారు మంచి గుర్తింపు పొందుతారని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్(డీజీ) వినయ్‌కుమార్‌సింగ్ పేర్కొన్నారు. మంగళవారం హుజూరాబాద్ సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జైలులోని పలు విభాగాలను పరిశీలించారు. మొదట జైలు ఆవరణ, ప్రహరీ, చుట్టూ తిరిగి పరిశీలించారు. హుజూరాబాద్ ఉప కారాగారం సూపరింటెండెంట్ ఉపేందర్‌రావు పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, జైలు ఆవరణలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను చూసి అభినందించారు. వెనుకవైపుగా బండరాళ్లను తొలగించి, కంచెను మరింత పటిష్ఠపర్చాలని సూచించారు. గతంలో ఉన్న తీరును కాకుండా ప్రస్తుతం అనేకంగా మార్పులు చోటుచేసుకుంటున్న దృష్ట్యా అన్ని విషయాల్లో తగిన విధంగా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. జైలులోని వార్డర్ల పని తీరును పర్యవేక్షించారు. జైలులోని అండర్ ట్రయల్ ఖైదీల వివరాలను తెలుసుకున్నారు. దీనికి ముందు జైలు సిటిజన్ ఫోరం సభ్యులు మొలుగు దయాకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. దయాకర్ లాంటి సేవా దృక్పథం ఉన్న వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు. దయాకర్ కుమారులు, భార్యకు ఆర్థిక సాయంగా చెక్కును అందించారు. ఇతరులకు సేవలందించే గుణం అరుదుగా ఉంటుందని తెలిపారు. మంచి వ్యక్తిత్వంతో ఆయన నడుచుకున్న తీరును బాధిత కుటుంబానికి వివరించారు. ఆయన వెంట జైళ్లశాఖ డీఐజీ కేశవనాయుడు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

హైదరాబాద్: దృష్టి మరల్చి దోపిడీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలోని ఏడుగురు సభ్యులను హైదరాబాద్ అఫ్జల్‌గంజ్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.40వేల నగదు, 5 చరవాణులు, ఓ డెబిట్ కార్డు, గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నామని అఫ్జల్‌గంజ్ సీఐ పీజీ రెడ్డి తెలిపారు. ఈ నెల 22న సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పి.రవీంద్ర అనే వ్యాపారి అఫ్జల్‌గంజ్ ప్రాంతంలో నగదు బ్యాగ్‌తో నడుచుకుంటూ వెళ్తుండగా ఈ ముఠా సభ్యులు దృష్టి మరల్చి దోపిడీకి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల పుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఉన్నారని వెల్లడించారు. త్వరలో జరగబోయే గణేష్ నిమజ్జనం సందర్భంగా దోపిడీలకు పాల్పడేందుకు ఈ ముఠా నగరానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## కోహ్లి లాంటి ఆటగాడ్ని చూడలేదు

భారత కెప్టెన్ విరాట్ కోహ్లి లాంటి క్రికెటర్‌ని తానెక్కడా చూడలేదని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ఆటలో ఎవరినీ అనుసరించకుండా తనకంటూ ప్రత్యేక శైల్ని కోహ్లి సృష్టించుకున్నాడ్ని.. అతను ఈ తరానికి బెస్ట్ క్రికెటర్ అంటూ డివిలియర్స్ ప్రశంసించాడు. గత వారంలో దక్షిణాఫ్రికా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి అనూహ్యంగా తప్పుకున్న డివిలియర్స్ తాజాగా మీడియాతో సుదీర్ఘంగా మాట్లాడాడు.

వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్న క్షణం నుంచీ నేను చాలా హ్యాపీగా ఉన్నాను. ఈ నిర్ణయంతో నేను మళ్లీ రీఫ్రెష్ అయిన భావన కలుగుతోంది. నా జీవితం క్రికెట్‌తో మమేకమైపోయింది. అందుకే.. కెరీర్ చివరాంకంలో ఆటని ఎంజాయ్ చేయాలనే ఉద్దేశంతో కెప్టెన్సీని వదులుకున్నా.

నా కెరీర్ ఇంకో రెండు లేదా.. గరిష్టంగా మరో ఏడేళ్లు ఉండొచ్చేమో నాకు తెలీదు. ఇక వచ్చే ఏడాది భారత్ జట్టు దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ కోసం వస్తోంది. రెండేళ్ల క్రితం మేము భారత్ గడ్డపై ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాం.

కానీ.. ఈ సిరీస్‌లో మాత్రం వారికి గట్టిపోటీనిస్తాం. కెప్టెన్ విరాట్ కోహ్లి తనకంటూ ప్రత్యేక శైలి సృష్టించుకున్నాడు. నా గురించి కోహ్లి ఇప్పటికే చాలా సార్లు చెప్పాడు. కానీ.. అతనే ఈ తరానికి అత్యుత్తమ ఆటగాడు. ఇద్దరం చాలా సరదాగా, ఆటపై అంకితభావంతో గౌరవంగా ఉంటాం అని డివిలియర్స్ వివరించాడు.

## ఇంటింటా మిషన్ భగీరథ నీరు అందాల్సిందే



కరీంనగర్ : మిషన్ భగీరథ పనులపై ఇప్పటికే పలుమార్లు సమావేశం నిర్వహించి స్పష్టంగా నిర్దేశించా.. సింగిల్ రోడ్లు, డబుల్ రోడ్లు, ఫోర్‌లైన్, జాతీయ రహదారుల అంశాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మళ్లీ ప్రజాధనం దుర్వినియోగం కాకుండా నిర్మాణాలుండాలని స్పష్టంగా చెప్పాను.. ప్రతి రూపాయి సద్వినియోగం కావాలని నొక్కి చెప్పిన.. ఇంత చెప్పినా మీలో మార్పు రాకుంటే ఎలా..నని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. 15 ఏళ్లు, పదేళ్ల తరబడి ఇదే జిల్లాలో పనిచేస్తూ పదోన్నతులు పొందారు.. మీ పనితీరు ఇలాగుంటే ఎలాగని చురకలంటించారు. కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో మిషన్ భగీరథపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మీ వల్ల మాకు చెడ్డపేరు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలకు మంచి చేయాలనే తపనతో ప్రజాజీవితంలో ఉంటే మీ నాణ్యత లేని పనులతో ఎలా ప్రజల దగ్గరకు వెళ్లగలమని ప్రశ్నించారు.

మిషన్ భగీరథ పథకం పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకంలో డిసెంబర్ 2017 చివరినాటి కల్లా ఇంటి ఇంటికి నల్లా నీరు ఇస్తామని ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పనులు యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని అన్నారు. పైపులైన్లు, నీళ్లట్యాంకు నాణ్యతతో నిర్మిస్తున్నారా లేదా అన్నది అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రముఖ దేవాలయాలైన వేములవాడ, కొండగట్టు, ధర్మపురి భక్తులు అధిక సంఖ్యలో సందర్శిస్తారని తదనుగుణంగా డిజైన్ చేసుకోవాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ ఎస్‌ఈ నియోజకవర్గాల వారీగా డీఈలతో సమావేశం ఏర్పాటు చేసుకుని ఎక్కడెన్నా సమస్యలుంటే సంబంధిత శాసనసభ్యుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు.

**సమాచారం లేదు.. చెప్పినా పట్టించుకోరు: ఎమ్మెల్యేలు**

మిషన్ భగీరథ పనులు చక్కగా జరుగుతున్నాయని అనుకున్నం.. ప్రజాక్షేత్రంలోకి వెళితే అసలు విషయాలు తెలుస్తున్నాయని ఎమ్మెల్యేలు మిషన్ భగీరథ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో పనులు సక్రమంగా చేస్తున్నప్పటికీ ప్రణాళిక లేమి, పర్యవేక్షణ లేకపోవడంతో రహదారులను ధ్వంసం చేస్తున్నారని దీనివల్ల లక్షల ధనం వృథా అవుతోందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. అసలు అధికారులు సమాచారమే ఇవ్వరని, మండల పరిషత్ సమావేశాలకు వెళితే అక్కడున్న సమస్యలను ఎస్‌ఈకి వివరిస్తే హైదరాబాద్‌లో ఉన్నానని చెబుతారని, ఇష్టారీతిగా పనులు చేస్తే నష్టపోయేది ఎవరని చొప్పదండి ఎమ్మెల్యే బొడిగె శోభ ప్రశ్నించారు. తన నియోజకవర్గంలోనూ పనులు నత్తనడకన సాగుతున్నాయని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు పుట్ట మధు, దాసరి మనోహర్‌రెడ్డి, ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డిలు అధికారుల నిర్లక్ష్య వె%ఖరిని ఎండగట్టారు. ప్రభుత్వ చీఫ్ విప్ పాతూరి సుధాకర్‌రెడ్డి, సాంస్కృతిక సారథి ఛైర్మన్ రసమయి బాలకిషన్, ఐడీసీ ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ తుల ఉమ, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, బొడిగె శోభ, దాసరి మనోహర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, వొడితెల సతీష్‌కుమార్, పుట్ట మధు, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల పాలనాధికారులు సర్ఫరాజ్ అహ్మద్, కృష్ణభాస్కర్, పెద్దపల్లి ఇన్‌ఛార్జీ పాలనాధికారి ప్రభాకర్‌రెడ్డి, జగిత్యాల సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ, మిషన్ భగీరథ ఎస్‌ఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ ప్రకాశ్‌రావు, ఇరిగేషన్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

**భిన్నత్వంలో ఏకత్వం మన కరీంనగర్**

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక కరీంనగర్.. మత సామరస్యానికి నెలవె%న జిల్లాలో పండుగలు ప్రశాంతంగా జరగాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. అన్ని మతాలు ప్రభుత్వ దృష్టిలో ఒకటేనని అందుకే సదరు పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.






VIJAYABHANU - Hyderabad

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published from ANH Apartments, Block-A, Flat No. 508, Bazar Ghat, Red Hills, Hyderabad-500 004. and printed at **VIJAYABHANU PRESS**, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003. R.N.I. No. 37754/81. Postal Regd. No. H-HD-1017/2006-08, Phone : 040 23370933, Fax : 040 66770933, Cell: 9701529570 ☆ e-mail: vijayabhanudaily@gmail.com